RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 310 పేజీలు - 08 గురువారం 02 అక్టోబర్ 2025

## 3న అలయ్ బలయ్ కార్యక్రమం

### ప్రముఖులకు దత్తాత్రేయ ఆహ్వానం



**తొలిఅక్షరం/హైదరాబాద్,అక్టోబర్1:** దసరా సందర్భంగా ఏటా నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమాన్ని 3న నిర్వహిస్తున్నామని అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్మన్బండారు విజయలక్ష్మి తెలిపారు. దత్తాత్రేయ తనయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నాంపల్లి లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్‌గా హాజరవుతారని ఆమె వెల్లడించారు. ఏటా అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. రాష్ట్ర ఉద్యమకారులకు, ప్రముఖులకు సన్మానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రపతి సహా పలువురు ప్రముఖులకు దత్తాత్రేయ స్వయంగా ఆహ్వానాలు అందించారు. గవర్నర్‌గా పదవీకాలం ముగియడంతో ఆయన స్వయంగా కార్యక్రమం చేపట్టారు.




**పాఠకులకు, శ్రేయోభిలాషులకు, తెలుగు రాష్ట్రాల ప్రజలకు దసరా శుభాకాంక్షలు**

నేడు దసరా పర్వదినం సందర్భంగా పత్రికా కార్యాలయానికి సెలవు. కావున రేపు (శుక్రవారం 3-10-2025) సంచిక వెలువడదు . పునర్దర్శనం శనివారం..

పస్తం సైదులు తొలి అక్షరం ఎడిటర్

## జూబ్లీహిల్స్ ఎన్నికపై
# సిఎం రేవంత్ కసరత్తు

- సిఎంతో మంత్రులు, పిసిసి చీఫ్ భేటీ
- గెలుపు గుర్రాల అవకాశాలతో జాబితాకు సిఎం ఆదేశం



**తొలిఅక్షరం/హైదరాబాద్,అక్టోబర్1:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన కసరత్తును కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ ఎన్నిక షెడ్యూల్ కూడా వస్తుంది కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థి ఎంపికపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సీఎం రేవంత్ రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ భేటీ అయ్యారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల అభ్యర్థులతో పాటు జూబ్లీహిల్స్ అభ్యర్థిపై చర్చ జరిగింది. ఈ నెల 6న ఏఐసీసీలో స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో స్క్రీనింగ్ కమిటీ సమావేశంకు ముందే అభ్యర్థుల




ఎంపికను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. దీనిపై నివేదిక ఇవ్వాలని ముగ్గురు మంత్రులకు ఆయన సూచించారు. తాజా రాజకీయ పరిస్థితులను వివరిస్తూ.. నివేదికలో అభ్యర్థుల పేర్లు, వివరాలు ఉండాలని పేర్కొన్నారు. గెలుపు గుర్రాన్ని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నిలబెట్టాలన్న కోణంలోనే నివేదిక ఉండాలని సీఎం పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికశాతం స్థానాలను కైవసం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ అంశంలో ఇన్‌ఛార్జ్ మంత్రులతోపాటు ఎంపీల భాగస్వామ్యంతో వెళ్లాలని సూచించారు. మిగతా2లో...

## కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం

ఎపిలో నాలుగు,తెలంగాణకు నాలుగు మంజూరు




2లో

## ఆర్ఎస్ఎస్ ఒక సంస్థ కాదు..
# ఒక నిర్మాణాత్మక శక్తి

- నేషన్ ఫస్ట్ ఆర్ఎస్ఎస్ నినాదం
- దేశ సేవలో ఎప్పుడూ ముందే...
- శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోడీ వెల్లడి



**తొలిఅక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 01:** భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఉన్న భారతదేశానికి చొరబాటుదారుల నుంచి ముప్పు పొంచి ఉందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వీరి వల్ల అంతర్గత భద్రతతోపాటు మత సామరస్యం ఆపదలో పడే అవకాశం ఉందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో బీఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మిగతా2లో...



## కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు తీపివార్త

3 శాతం డిఎ పెంపునకు కేబినేట్ ఆమోదం

**తొలిఅక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 01:** ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం శుభవార్త చెప్పింది. దీపావళి కానుకగా కరవు భత్యాన్ని 3 శాతం పెంచేందుకు కేంద్ర క్యాబినెట్ మిగతా2లో...

## బంగాళాఖాతంలో
# అల్పపీడనం


### ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర్షసూచన



**తొలిఅక్షరం/విశాఖపట్టణం, అక్టోబర్ 01:** ఏపీ, తెలంగాణ రాష్ట్రాలను వరుణుడు ఏమాత్రం వదిలిపెట్టడం లేదు. మొన్నటి వాయుగుండం ప్రభావం పూర్తిగా తగ్గక ముందే.. మరో అల్పపీడనం కదలికలు ప్రారంభించింది. ఇది వాయుగుండంగా మారే అవకాశముందని, వచ్చే నాలుగు రోజులపాటు రెండు రాష్ట్రాల్లోనూ వర్షాలు తప్పవని వాతావరణశాఖ హెచ్చరించింది. గత కొన్ని నెలలుగా ఏపీ, తెలంగాణలో వర్షాలే ప్రధాన సమస్యగా మారాయి. కాలం మారినా వానలు మాత్రం ఆగడంలేదు. కొన్నిచోట్ల కుండపోతగా కురుస్తూ జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఇటీవల బంగాళాఖాతంలోని వాయుగుండం కారణంగా రెండు మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిశాయి. ఇప్పుడు మళ్లీ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. విపత్తుల నిర్వహణ సంస్థ సమాచారం ప్రకారం, మిగతా2లో...

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

- 2028లో అధికారంలోకి వస్తాం
- బిసి రిజర్వేషన్లపై చిత్తశుద్దిలేని కాంగ్రెస్
- మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్



**తొలిఅక్షరం/కరీంనగర్,అక్టోబర్1:** కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడంతోపాటు 2028 లో తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల మిగతా2లో...



## కేసీఆర్ రైతుబంధు పాలన
# స్వర్ణయుగం

- ఎక్స్ వేదికగా కెటిఆర్ వెల్లడి

**తొలిఅక్షరం/హైదరాబాద్,అక్టోబర్1:** తెలంగాణలో 2014 నుంచి పదేళ్ల కాలంలో రైతుల బలవన్మరణాలు తగ్గాయన్న జాతీయ నేర గణాంక విభాగం నివేదికపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తన అధికారిక సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ ద్వారా స్పందన మిగతా2లో...

## బిసి హక్కుల కోసం
# బిఆర్ఎస్ ఉద్యమించాలి

- వచ్చేయేడు లక్షమందితో బతుకమ్మ నిర్వహిస్తా
- స్థానిక ఎన్నికలపై గందరగోళం తొగించాలి: కవిత

**తొలిఅక్షరం/హైదరాబాద్,అక్టోబర్1:** బతుకమ్మ వేడుకల సందర్భంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. చింతమడక నుంచి లండన్ వరకు బతుకమ్మను తీసుకెళ్లిన అనుభవం ఉందని గుర్తుచేసిన ఆమె, ప్రస్తుతం తెలంగాణలో సోయి లేని ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. బతుకమ్మ నిమజ్జనంలో సీఎం పాల్గొనడం ఆహ్వానించదగ్గ విషయమేనని పేర్కొన్న కవిత, అయితే గిన్నిస్ రికార్డ్ కోసం బతుకమ్మను వాడుకోవడం ఎందుకని ప్రశ్నించారు. కేవలం పది వేల మంది మహిళలతో బతుకమ్మ నిర్వహించి అవమాన పరిచారని ఆరోపించారు. వచ్చే సంవత్సరం లక్ష మంది మహిళలతో



బతుకమ్మ జరిపి గిన్నిస్ రికార్డులో స్థానం సంపాదిస్తామని కవిత ప్రకటించారు. బీసీ కులగణన చేపట్టినప్పుడు తప్పు అన్నారు, కానీ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల జీవో ఇచ్చిన వెంటనే కేసులు వేశారని కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి సన్నిహితులే ఈ కేసులు వేశారని ఆమె ఆరోపించారు. మిగతా2లో...

# కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు తీపివార్త

(మొదటి పేజీ తరువాయి)

ఆమోద ముద్ర వేసింది. ఈ మేరకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం వెల్లడించారు. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ (ఆం)ను కేంద్రం సవరిస్తూ ఉంటుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు పరిహారంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ కరవు భత్యాన్ని అందజేస్తారు. 3శాతం పెంపు నిర్ణయంతో 55 శాతంగా ఉన్న డీఏ 58 శాతానికి చేరనుంది. 49 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 69 లక్షల మంది పింఛనుదారులు లబ్ది పొందనున్నారు.ఇదిలాఉంటే.. దసరా, దీపావళి సందర్భంగా రైల్వే ఉద్యోగులకు బోనస్ చెల్లించేందుకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. 78 రోజుల వేతనాన్ని 'ఉత్పాదకతతో ముడిపడిన బోనస్' (ఖఒః) రూపంలో చెల్లించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో మొత్తం 10.91 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ డీఏ పెంపుతో పాటు క్యాబినెట్ మరికొన్ని నిర్ణయాలు తీసుకుంది. రూ.5,863 కోట్లతో 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. అలాగే రూ.11,440 కోట్లతో పప్పుధాన్యాల స్వయం సమృద్ధికి ఆమోదం ఇచ్చింది.

# కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

**తొలిఅక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 01:** ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా.. దేశవ్యాప్తంగా 57 నూతన కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణకు నాలుగు, ఆంధ్రప్రదేశ్‌కు నాలుగు కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేసింది. వీటి నిర్మాణానికి కేంద్రం రూ.5,863 కోట్లు కేటాయించినట్లు సమాచారం. ఆంధప్రదేశ్‌లో.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మంగ సముద్రం, .కుప్పం మండలంలోని బైరుగానిప్లలె, .శ్రీకాకుళం జిల్లాలోని పలాస, .రాజధాని అమరావతిలోని శాఖమూరు ప్రాంతాల్లో ఈ కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. తెలంగాణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం, ములుగు జిల్లా కేంద్రం(గిరిజన ప్రాంతం), .జగిత్యాల జిల్లా - రూరల్ మండలం చెల్గల్, వనపర్తి జిల్లా - నాగవరం శివార్ ప్రాంతాల్లో విద్యాలయాలను కేంద్రం ఏర్పాటు చేయనుంది. మొదటిసారిగా అన్ని 57 కేంద్రీయ విద్యాలయాలను జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా మూడు సంవత్సరాల ప్రాథమిక ప్రీ-ప్రైమరీ తరగతులైన బాలవాటికలను కలిగి ఉంటాయి.

# జూబ్లీహిల్స్ ఎన్నికపై సిఎం రేవంత్ కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా సమావేశమై ఈ అంశంపై చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, తుమ్మల జిల్లా ఇన్‌ఛార్జిలుగా ఉన్నారు. టికెట్ ఆశిస్తున్న అభ్యర్థుల జాబితాను సిద్ధం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జిలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అలానే గెలుపు కోసం అనుసరించే ప్రణాళికలను కూడా సిద్ధం చేయాలని సూచించారు. ఇక్కడ బీసీ అభ్యర్థిని రంగంలోకి దించుతారా? లేదా ఓసీకి అవకాశం ఇస్తారా? అన్నది ఇంకా క్లారిటీ లేదు. బీసీ కోటాలో అంజాన్ కుమార్ యాదవ్, నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్ రేసులో ఉన్నారు. రెడ్డి కోటలో సీఎస్ రెడ్డి, రంజిత్ రెడ్డిలు ఉన్నారు.

# కేసీఆర్ రైతుబంధు పాలన స్వర్ణయుగం

(మొదటి పేజీ తరువాయి)


తెలియజేశారు. కేసీఆర్ రైతుబంధు పాలన రైతులకు స్వర్ణయుగమనే విషయం మరోమారు రుజువైందని ఆయన పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, ప్రాజెక్టులవల్ల 2014 నుంచి 2023 మధ్య తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయని కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. 2014లో తెలంగాణలో రైతులు, కౌలుదారులు, రైతు కూలీల ఆత్మహత్యల సంఖ్య 1,347గా ఉన్నదని, అదే 2023లో ఆ ఆత్మహత్యల సంఖ్య 56కు తగ్గిందని కేటీఆర్ చెప్పారు. అంటే 96 శాతం తగ్గుదల నమోదైందని అన్నారు. దేశంలోని రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ వాటా 2014లో 10.9 శాతం ఉంటే.. 2023 నాటికి అది 0.51 శాతం తగ్గిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పరిస్థితి తారుమారైందని విమర్శించారు. రెండేళ్లలోనే 700 మందికిపైగా అన్నదాతల ఆత్మహత్యలు నమోదయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు.

# బిసి హక్కుల కోసం బిఆర్ఎస్ ఉద్యమించాలి

(మొదటి పేజీ తరువాయి)

బీసీ హక్కుల కోసం బీఆర్ఎస్ ఉద్యమం చేస్తే మంచిదని సూచించారు.బీజేపీ నేత ఈటెల రాజేందర్‌పై కూడా కవిత ఘాటు కామెంట్స్ చేశారు. ఎవరూ పోటీ చేయొద్దంటూ బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. ఈటెల వ్యాఖ్యలు వ్యక్తిగతవేనా? లేక బీజేపీ పార్టీ స్టాండ్‌నా? అని ప్రశ్నించారు. మహారాష్ట్రలా ఎన్నికలు రద్దవుతాయని ఈటెల చెప్పడం కోర్టులను ప్రభావితం చేసే ప్రయత్నమేనని ఆమె విమర్శించారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును పాస్ చేసినప్పటికీ, వర్గీకరణ వారీగా రిజర్వేషన్లు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని కవిత వ్యాఖ్యానించారు. ఈ నెల 8న కోర్టు తీర్పు వచ్చిన తర్వాత మా కార్యాచరణను ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగు తాయో లేదో ఇంకా క్లారిటీ లేదని, పోటీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ పనులను ప్రభుత్వం చేపట్టడం స్వాగతించదగ్గదని పేర్కొన్నారు.

# మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి (73) కన్నుమూత



**తొలిఅక్షరం/హైదరాబాద్,అక్టోబర్1:** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కొద్దిసే పటి క్రితం ఏఐజీ ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఎల్లుండి సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో దామోదర్ రెడ్డి అంత్యక్రియలు జరుగుతాయి.ఐదు సార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి మంత్రిగా పనిచేసిన పనిచేసారు. తుంగతుర్తి, సూర్యాపేట నియోజక వర్గాల నుంచి ప్రాతినిధ్యం వహించారు.

# మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి మాతృ వియోగం

## - సంతాపం తెలిపిన కెటిఆర్

**తొలిఅక్షరం/హైదరాబాద్,అక్టోబర్1:** బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాతృమూర్తి చర్లకోల లక్ష్మమ్మ మరణించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద సందర్భంలో లక్ష్మారెడ్డికి, వారి కుటుంబ సభ్యులందరికీ కేటీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్ష్మమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

# ఆర్ఎస్ఎస్ ఒక సంస్థ కాదు..

# ఒక నిర్మాణాత్మక శక్తి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా రూ.100 నాణెంతోపాటు పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆర్ఎస్ఎస్ అనేది ఒక సంస్థ కాదని.. వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణం కోసం పాటు పడే శక్తి అని అభివర్ణించారు. నేను అనే అహాన్ని వీడి.. మనం అనే సామూహిక భావన వైపు నడిపించే ప్రయాణమే ఆర్ఎస్ఎస్ అని వివరించారు. ఆర్ఎస్ఎస్‌కు అనేక అనుబంధ సంస్థలు ఉన్నా.. వాటి అంతిమ లక్ష్యం ఒక్కటేనని.. జాతీయతే అగ్రస్థానమని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ అనుబంధ సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండవని పేర్కొన్నారు. సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ దేశ నిర్మాణంతోపాటు స్వాతంత్ర్య పోరాటం కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. ఇక స్వాతంత్ర్యం అనంతరం ఆర్ఎస్ఎస్‌పై అనేక దాడులు జరిగాయని.. వాటన్నింటినీ తట్టుకుని నిలబడిందని ప్రధాని మోదీ తెలిపారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకొంటున్న ఆర్ఎస్ఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఆర్ఎస్ఎస్ కృషి చేస్తోందన్నారు. అసత్యంపై సత్యం, అన్యాయంపై న్యాయం, అధర్మంపై ధర్మం గెలుస్తుందన్నారు. 'నది తన ప్రవాహంతో అనేక భూముల్లో పచ్చదనం పెంచుతుంది. నదీ ప్రవాహంలా ఆర్ఎస్ఎస్ కూడా ప్రజలకు సేవ చేస్తోంది. విద్య, వైద్యం, రైతులకు అనేకవిధాలుగా సంఘ్ సేవలు అందిస్తోంది. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తోంది. ఆర్ఎస్ఎస్ చేసే ప్రతి పనిలో నేషన్ ఫస్ట్ అనేది కన్పిస్తోంది. గతంలో సంస్థ స్ఫూర్తిని అణచివేసేందుకు తప్పుడు కేసులు బనాయించడం, నిషేధించడం వంటి అనేక ప్రయత్నాలు జరిగాయి. అయినా ఆర్ఎస్ఎస్ అన్నింటినీ తట్టుకొని నిలబడింది' అని మోదీ పేర్కొన్నారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ ఈ సంస్థ నేటికీ బలంగా నిలబడిందన్నారు. అవిశ్రాంతంగా దేశానికి, సమాజానికి సేవ చేస్తోందన్నారు. వారి ప్రయత్నాలు దేశంపై ఉన్న భక్తి, త్యాగం, నిబద్ధతకు నిదర్శనమన్నారు. తాజాగా విడుదల చేసిన రూ.100 నాణెంపై ఓవైపు జాతీయచిహ్నం.. మరోవైపు భారతమాత చిత్రం ఉంటుందన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మన కరెన్సీపై భరతమాత ఉండటం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయులను చొరబాటుదారుల నుంచి రక్షించేందుకే డెమొగ్రఫిక్ మిషన్ చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే.అదీకాక వచ్చే ఏడాది బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి పాలనా పగ్గాలు చేపట్టాలని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలో ముస్లింలు అధికంగా ఉన్న బంగ్లాదేశ్ నుంచి ఓట్ల కోసం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీ చొరబాటుదారులను ప్రోత్సహిస్తున్నారని ప్రధాని మోదీ గతంలో విమర్శించిన విషయం విదితమే.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమమధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ అల్పపీడనం వాయువ్య దిశగా కదిలి గురువారానికి వాయుగుండంగా బలపడనుంది. శుక్రవారం ఉదయానికి ఇది దక్షిణ ఒడిశా ? ఉత్తరాంధ్ర తీరాలను తాకే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వారం రోజులపాటు వర్షాలు కురుస్తాయని అంచనా. ముఖ్యంగా పార్వతీపురం మన్యం, అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఏలూరు, కృష్ణా జిల్లాల్లోనూ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాగల 12 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. అనంతరం తీవ్ర వాయుగుండంగా మారి .. ఎల్లుండి ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశా మధ్య తీరం దాటే అవకాశముందని పేర్కొంది. దీని ప్రభావంతో ఇవాళ విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, యానాం, కోనసీమ, ఉభయగోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశముందని అధికారులు వెల్లడించారు. ఇవాళ ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, అల్లూరి, మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్నారు. మత్స్యకారులు నాలుగు రోజుల పాటు వేటకు వెళ్లవద్దని సూచించారు. తీర ప్రాంతాల్లోని అన్నిపోర్టులకు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మరోవైపు తెలంగాణలోనూ మూడు నుంచి నాలుగు రోజుల వరకు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, గురువారం, శుక్రవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేంద్రం రూ.40 వేల కోట్ల విలువైన ఎరువులను రాయితీపై ఇస్తుందని, ఎరువుల కొరతను అడ్డుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం.. కేంద్రంపై నెట్టడం సరికాదన్నారు. బీసీ రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. అయితే కాంగ్రెస్ చిత్తశుద్ధితో పనిచేయడం లేదన్నారు. తెలంగాణ రాష్టంలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో.. రాష్టంలోని ప్రధాన పార్టీలన్నీ ఎన్నికలకు రంగం సిద్ధం చేశాయి. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తమ పార్టీ బలహీనంగా లేదని,



బలంగా ఉందని.. రానున్న స్థానిక ఎన్నికల్లో నెం.1గా నిలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. రామచందర్ రావు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై అధికార పార్టీపై విమర్శలు చేశారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశ్యం జీవోలో లేనందున 42 శాతం రిజర్వేషన్లకు తాము మద్దతు ఇస్తున్నామని ఆయన తెలిపారు.ఈ విషయంలో ప్రభుత్వం ముందు నుండి నాటకాలు ఆడుతోందని ఆయన అన్నారు. అలాగే గవర్నర్, బీజేపీ అడ్డుకుంటున్నాయని ఆరోపించిందని, అయితే ఇప్పుడు జీవోను ఎలా జారీ చేశారని ఆయన ప్రశ్నించారు. ఈ జీవోను గతంలోనే ఇచ్చి ఉంటే సమస్య ఇంతవరకు వచ్చేది కాదని రామచందర్ రావు అభిప్రాయపడ్డారు. తమ పార్టీ ఎన్నికలకు పూర్తిగా సిద్ధంగా ఉందని రామచందర్ రావు ప్రకటించారు. స్థానిక ఎన్నికలపై కోర్టులకు వెళ్లిన వారికే ఆ విషయం తెలుసునని, తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీకి బలం బాగా పెరిగిందని, గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం కూడా పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈసారి స్థానిక ఎన్నికల్లో తాము అత్యధిక స్థానాలు గెలుచుకుని నంబర్ వన్ పార్టీగా నిలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# సమర్థంగా స్థానిక ఎన్నికల నిర్వహణ


## • నూతన డిజిపిగా బాధ్యతలు చేపట్టిన శివధర్ రెడ్డి



**తొలిఅక్షరం/హైదరాబాద్,అక్టోబర్1:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నూతన డిజిపిగా బాధ్తయలు స్వీకరించిన శివధర్ రెడ్డి తెలిపారు. మాకు బలమైన జట్టు ఉంది. క్షేత్రస్థాయిలో సాంకేతికతను వినియోగించుకుంటాం అన్నారు. రాష్ట్రంలో పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతామని నూతన డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. నూతన డీజీపీగా ఆయన లక్డీకపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. వేద మంత్రాలతో డీజీపీ కార్యాలయంలోకి ఆయన్ను పండితులు ఆహ్వానించారు. తెలంగాణ 6వ డీజీపీగా 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ డీజీపీగా అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పోరాట మార్గం వీడేందుకు సిద్ధమని ఇటీవల నక్సల్స్ నేత లేఖ రాశారు. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని వారిని కోరుతున్నాం. మావోయిస్టుల సిద్ధాంతాలు ఆచరణలో విఫలమయ్యాయని భావిస్తున్నాం. లొంగిపోయిన వారికి అన్ని రకాలుగా అండగా ఉంటాం. రాష్ట్రంలో పోలీసుస్టేషన్ల సంఖ్య కంటే పోలీసుల్లో నైపుణ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. పోలీసు శాఖ ప్రత్యేక విభాగాల్లోని ఖాళీలను నిపుణులతో భర్తీ చేస్తాం అని డీజీపీ తెలిపారు. తెలంగాణలో శాంతి భద్రతలు కాపాడం మా మొదటి కర్తవ్యం. తెలంగాణ అభివృధికి, పెట్టుబడులు రాకకు లా అండ్ ఆర్డర్ ఎంతగానో దోహదపడుతుంది. మా ముందు ఉన్న లక్ష్యం స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించడం. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవడండి. మావోయిస్టులపై నమోదు అయిన కేసులు విషయంలో సానుకూలంగా వ్యవహరిస్తా. మావోయిస్టుపై వేధింపులు ఉండవు. ప్రభుత్వం ముందు మీరు ఆత్మసమర్పణ చేసుకోండి, ముందుకు రండి. మావోయిస్టు పార్టీ నుండి బయటికి రండి. మావోయిస్టు పొలిట్ బ్యూరో సుజాత ఇటీవలే మావోయిస్టు పార్టీని వీడారు. వేణుగోపాల్ ఇచిన స్టేట్మెంట్ జగన్ ఖండించారు. మావోయిస్ట్ నేత జగన్ ఇచిన స్టేట్మెంట్ అందరూ చూసాం. వీరి మధ్యలో సమస్యలు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం మావోయిస్టులకు అందించాల్సిన బెనిఫిట్స్ అందిస్తాం.

# డిసెంబర్‌లో పుతిన్ భారత్ పర్యటన

## • కేంద్రప్రభుత్వ వర్గాల వెల్లడి



**తొలిఅక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 01:**

రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ డిసెంబర్‌లో భారత్‌లో పర్యటించనున్నారు. ప్రతి ఏటా జరిగే శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు డిసెంబర్ 5-6 తేదీల్లో భారత్‌కు రానున్నారు. సుంకాలతో అమెరికా విరుచుకుపడుతున్న వేళ.. భారత్-రష్యా సంబంధాలు మరింత బలోపేతమవుతున్న క్రమంలో తాజా పర్యటన మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. భారత్‌లో పుతిన్ పర్యటన ఉంటుందని జాతీయ భద్రతా సలహా దారు అజిత్ డోభాల్ ఈ ఆగస్టులో మాస్కో పర్యటన సందర్భంగా ప్రకటించారు. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ కూడా పర్యటన ఉంటుందని గత వారం ధ్రువీకరించినప్పటికీ తేదీలు వెల్లడించలేదు. డిసెంబర్ 5, 6 తేదీల్లో పర్యటన ఉంటుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.ప్రధాని మోదీ, పుతిన్‌లు గత ఏడాది రెండు సార్లు భేటీ అయ్యారు. జులైలో ఇరుదేశాల శిఖరాగ్ర సమావేశంలో భాగంగా ప్రధాని మోదీ రష్యాకు వెళ్లారు. అక్టోబర్‌లో బ్రిక్స్ సదస్సు సందర్భంగా కజాన్‌లో మరోసారి వీరిద్దరూ సమావేశమయ్యారు. ఇటీవల చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో పుతిన్-మోదీలు భేటీ అయి పలు అంశాలపై చర్చించారు.

# చెడుపై మంచి సాధించడమే విజయం

● ఆయుధ, వాహనాల పూజ





**తొలిఅక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 1:** చెడుపై మంచి సాధించడమే విజయానికి సాదృశ్యంగా విజయదశమి అని మహబూబాబాద్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి తిరుపతిరావు అన్నారు. విజయదశమి పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారి సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాను సారము ఆయుధ, వాహన పూజ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో ప్రతి సంవత్సరం దసరా పండగ ముందు ఆయుధ పూజ నిర్వహించడం సంప్రదాయంగా వస్తుందని, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. సమాజంలో చెడును పారద్రోలేందుకు పోలీసు విభాగం నిరంతర కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తరపున పోలీస్ సిబ్బందికి, ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ డి ఎస్పీలు శ్రీనివాస్, విజయ ప్రతాప్, రూరల్ సీఐ సర్వయ్య, ఆర్ ఐ లు అనిల్, సోములు, భాస్కర్, నాగేశ్వర్ రావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ సభ్యులందరికీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ అక్టోబర్ 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఆగస్టు 1న ,వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని నవత ఆటో యూనియన్ సభ్యులందరికీ తన సొంత ఖర్చులతో ఉచితంగా ప్రమాద బీమా చేపిస్తానన్న మాట ప్రకారం. 160 మంది డ్రైవర్లకు సంవత్సరం పాటు ఉచితంగా ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయల బీమా ఇన్సూరెన్స్ చేపించిన టి పి సి సి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి. బుధవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ సెంటర్లో నవత ఆటో యూనియన్ అధ్యక్షుడు మోడెం సురేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇన్సూరెన్స్ భీమ పత్రాలను నవత ఆటో యూనియన్ డ్రైవర్లకు అందించిన సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, ఈ సందర్భంగా సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ ఒక సంవత్సరమే కాకుండా ఐదు సంవత్సరాలు కంటిన్యూగా నేనే ప్రతి సంవత్సరం ఇన్సూరెన్స్ పాలసీ బీమా అందరికీ చెల్లిస్తానని, ఇంకా ఎవరైనా డ్రైవర్లు ఉంటే వాళ్ల పేర్లు కూడా పంపించాలని యూనియన్ బాధ్యులకు తెలిపారు. డ్రైవర్ల అందరూ ప్రభుత్వానికి పరోక్షంగా సేవ చేస్తున్నారని, ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చుటలో డ్రైవర్ల పాత్ర కీలకమని, వీరి కుటుంబాలు వీరిపై ఆధారపడి ఉన్నాయని, ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే ఎవరో ఏదో సహాయం చేస్తారని, ఎదురు చూడకుండా చట్టప్రకారం ఇన్సూరెన్స్ చేసి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని పొందే అవకాశం ప్రభుత్వం కల్పించిందని, ఇలాంటి ఇన్సూరెన్స్ లను వినియోగించుకోవాలని డ్రైవర్లకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి కి చిరు సన్మానం చేశారు .కార్యక్రమంలో నవత ఆటో యూనియన్ అధ్యక్షుడు మోడెం సురేష్, శ్రీరంగం శ్రీనివాస్, ఉల్లేరావు ప్రభాకర్, పెండ్యాల రాజు, బద్రు నాయక్, మోడెం రాజు, మహమ్మద్ అమీర్, నవత ఆటో యూనియన్ డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో చండీ హెూమం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయంలో పదవ రోజు అమ్మవారు శ్రీ మహిషాసుర మర్దినిగా దర్శనం ఇచ్చారు. ఆలయ దర్మకర్తలు ఏనుగు సుగంధిని-సురేందర్ రెడ్డి దంపతులు చండీ హెూమం నిర్వహించారు.పూజలు నిర్వహించారు. చండీ హెూమంనకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.వేద పండితులు చంద్రశేఖర శాస్త్రి,అంఖిత్ శర్మ హెూమం నిర్వహించారు.భక్తులకు పూజ జరిపించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ భక్తులు లోడి శంకర్ రోహిణి,బీసు ధనలక్ష్మి,మనోహర్ లాల్ ,ఎద్దు మత్యగిరి ,కోల లక్ష్మయ్య పాల్గొన్నారు.అమ్మవారి సేవలో యువజన సంఘం సభ్యులు గట్టు విశాల్ ,సూర్య ,మహేశ్ ,బండారి సాయి కృష్ణ,లోడి ప్రదీప్,ధనరాజ్, పవన్,లోడి సాయి కుమార్, సాయి చరణ్, లోడి వినోద్, లోడి మణికంఠ, ఎల్మనేటి మత్యగిరి, పాశం మణికంఠ ,శిగపంజాల వివేక్, వివేక్ రాజ్ ,బీసు నరేశ్ ,బూడిద శివ ,సాయిరాం , నాతి పవన్ ,కోరె దుర్గా ప్రసాద్ , ఉగ్గె ప్రమోద్ ,కోరె ప్రసాద్ , పొన్నగాని నితీన్ ,కోరె హరీశ్ , గట్టు విక్రమ్ ,తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ న్యూస్ ఇక మీగ్యాస్ కనెక్షన్‌ను సిమ్‌లాగా పోర్ట్ చేసుకోవచ్చు!



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 01:** వంట గ్యాస్ వినియోగదారులకు శుభవార్త మొబైల్ నంబర్ పోర్టబిలిటీ తరహాలో త్వరలో ఎల్పీజీ కనెక్షన్లను కూడా మరో కంపెనీకి మార్చుకోవడానికి అనుమతించే "ఎల్పీజీ ఇంటర్ ఆపరబిలిటీ"పై పెట్రోలియం, సహజ వాయువు నియంత్రణ బోర్డు (పిఎన్జీఆర్బీ) ఒక ముసాయిదాను సిద్ధం చేసింది. దీనిపై వినియోగదారులు, పంపిణీదారుల నుండి సూచనలు కోరింది. 2013లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైన ఈ విధానం,అప్పట్లో డీలర్‌ను మార్చుకునే పరిమిత అవకాశాలను ఇచ్చింది.ఇప్పుడు కంపెనీల మధ్య పోర్టబిలిటీని పరిశీలిస్తోంది.ఈ మేరకు పెట్రోలియం మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి మాట్లాడుతూ పెరుగుతున్న వినియోగదారుల సంఖ్యకు అనుగుణంగా సేవలను మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

# బాధిత కుటుంబానికి అంబేద్కర్ సంఘం పరామర్శ



**తొలి అక్షరం/గణపురం:** మండలంలోని ధర్మరావు పేట గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఇటీవలే కులం పేరుతో దూషించి దాడి చేయగా అవమానంతో పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన దళిత రైతు బొల్లం బిక్షపతి కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. మృతుడి భార్య బొల్లం రమ పిల్లలు కీర్తన అకిరా లను ఓదార్చి జరిగిన సంఘటనపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బొల్లం బిక్షపతిని కులం పేరుతో దూషించి దాడి చేసిన పూజారి బాబును వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చనిపోయి ఆరు రోజులు గడుస్తున్న సంబంధిత అధికారులు వారిపై చర్య తీసుకోకపోవడం వెనుక అంతర్యం ఏమిటని దళిత సంఘాలు ప్రశ్నిస్తున్నాయి, దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయకపోతే అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో దళితులకు జరుగుతున్న అన్యాయాలపై పోరాటం చేస్తామని అన్నారు. తక్షణమే బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూజగుండ్ల స్వామి, మోర హనుమంతు, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు కోడెపాక ప్రవీణ్, బండారు శంకరు, కడారి బాబు, బొల్లం రాజేందర్ పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకలలో చిన్నారిని ఆశీర్వదించిన ప్రియదర్శిని యూత్ క్లబ్ కన్వీనర్ చల్లా రఘోత్తం రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ అక్టోబర్ 1:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణంలో నెక్కొండ వాసవి ఫంక్షన్ హాల్లో చల్లా రామిరెడ్డి -శిరీష దంపతుల కూతురు మను శ్రీ మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని యూత్ క్లబ్ కన్వీనర్ కరెంటు డిపార్ట్మెంట్ రిటైర్డ్ ఏ ఈ చల్లారగోత్తమ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇదునూరి సాయి కృష్ణ,నేతుల సారంగపాణి,యాదవ్ దిలీప్ యాదవ్,గంద్రకోటి చెన్న యాదవ్,తాళ్లపల్లి భాస్కర్ గౌడ్,వనం ఏకాంతం, పొట్లపల్లి వీరస్వామి, రమేష్ నాయక్, అల్లి యాదగిరి, మూసిన సారయ్య ,మూసిన శీను,చల్లా కమలాకర్ రెడ్డి,చల్లా లక్ష్మారెడ్డి,చల్లా ప్రవీణ్ రెడ్డి, చల్లా వెంకట్ రెడ్డి, చల్ల అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వృద్ధాప్యం దిన సందర్భంగా మేరా యువభారత్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 01:** ప్రపంచ వృద్ధాప్య దిన సందర్భంగా మేరా యువభారత్ సౌజన్యంతో యాదాద్రి భువనగిరి జిల్లా మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు ఆధ్వర్యంలో రాయిగిరిలోని సహృదయ వృద్ధాశ్రమము నందు 45 మంది వృద్ధులకు పండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య,మాజీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ నాయకులు జిల్లా గౌరవాధ్యక్షులు మంద సోమరాజు,ఆలేరు ఎస్టిఓ పరిధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పరిగెల రాములు,పూల చంద్రకుమార్ (కమాండర్),చిందం విజయకుమార్ వ్యాయామ ఉపాధ్యాయులు సురేందర్, పారునంది రాహుల్ తేజ,మాధవ్ కిరణ్ మరియు పూల కళ్యాణ్ మొదలగు ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు రఫీ మంచి కార్యక్రమం చేపట్టినందుకు ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు కార్యవర్గానికి ధన్యవాదాలు తెలియజేశారు.

## కేహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పల్లెర్లలో భవాని మాలధారణ స్వాములకు అన్నప్రసాద వితరణ

**అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి:దండు నవీన్ ముదిరాజ్**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ యువజన మండల నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు దండు నవీన్ ముదిరాజ్ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా శ్రీ మహిషాసురవర్ధిని దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తున్న అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో భవాని మాలధారణ స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దండు నవీన్ ముదిరాజ్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటూ కేహెచ్ఆర్ ఫౌండేషన్ స్థాపించి ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందజేస్తున్న కొప్పుల హరిదీప్ రెడ్డి దేవి శరన్నవరాత్రుల సందర్భంగా వారికి వారి కుటుంబ సభ్యులకు దుర్గామాత వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో దండు నవీన్ ముదిరాజ్ కుటుంబ సభ్యులు భవాని మాల ధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు .



## జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ యెల్లంల శ్రీధర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బుధవారం రోజున పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ యెల్లంల శ్రీధర్ రెడ్డి దసరా పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దసరా పండుగ అన్నివేళలా అందరిలో స్ఫూర్తి నింపాలని ఆకాంక్షించారు.

## కుటుంబ సమేతంగా విజయవాడ కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకున్న బీర్ల అయిలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో,అక్టోబరు 01:** విజయవాడ కనకదుర్గమ్మను బుధవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలతోపాటు ఆలేరు నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## హయత్ నగర్ మదర్ డైరీ హెడ్ ఆఫీసులో ఆయుధపూజ

**ముఖ్య అతిథిగా హాజరైన చైర్మెన్ గుడిపాటి మధుసూధన్ రెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 01:** హయత్ నగర్ మదర్ డైరీ హెడ్ ఆఫీసులో ఆయుధ పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి చైర్మన్ ఆధ్వర్యంలో మదర్ డైరీ ఉద్యోగులు ఘనంగా ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ , డీజీఎంలు,అధికారులు, ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతులమీదుగా బంగారు పథకాన్ని అందుకున్న పల్లె ఇంద్ర కుమార్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ కుమారుడైన పల్లె ఇంద్ర కుమార్ మంగళవారం రోజున జరిగిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో లైబ్రరీ మరియు ఇన్ఫర్మేషన్ సైన్స్ లో కనబరిచిన ప్రతిభకు గాను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకున్నారు.

## ఆత్మకూరు ఎం మండల ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

### - జాతీయ మానవ హక్కుల కమిటీ మండల చైర్మన్ నోముల రవిందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలో బుధవారం రోజున పత్రికల వారితో మాట్లాడుతూ చెడు పై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగే దసరా పండగ. ఆత్మకూరు ఎం మండల ప్రజలకు దసరా పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన జాతీయ మానవ హక్కుల కమిటీ మండల చైర్మన్ నోముల రవిందర్ రెడ్డి.

## బొడ్రాయి ఏరియాలో దుర్గామాతను దర్శించుకున్న ప్రియదర్శిని యూత్ కన్వీనర్ చల్లా రగొత్తం రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ అక్టోబర్ 1:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణంలో బొడ్రాయి ఏరియాలో దుర్గామాత దర్శనం చేసుకున్న ప్రియదర్శిని యూత్ కన్వీనర్ కరెంట్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ ఏ, ఈ చల్లా రగోత్తమ రెడ్డి, ఫ్యామిలీ, నెక్కొండ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ఫ్యామిలీ దుర్గామాతను దర్శించుకుని పూజా కార్యక్రమాలు కొనసాగించడం జరిగింది.

## దుర్గా మాతను దర్శించుకున్న నర్సంపేట టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

### నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ అక్టోబర్ 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఆంజనేయస్వామి గుడి ఆవరణలో ఏర్పాటుచేసిన దుర్గామాతని దర్శించుకున్న నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ,రామలయ్య కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,మండల కోశాధికారి కెవి సుబ్బారెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,గుంటుపల్లి ప్రభాకర్ రావు,బొమ్మర బోయిన రమేష్,తాళ్లపల్లి భాస్కర్ గౌడ్,వనం ఏకాంతం, ఈదునూరి ప్రభాకర్, లైసెట్టి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాడుగులపల్లి మండల ప్రజలందరికీ విజయదశమి పండుగ శుభాకాంక్షలు

### బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్లెంల ఏడుకొండలు



**తొలి అక్షరం/మాడుగులపల్లి/అక్టోబరు 01:** దసరా, లేదా విజయదశమి, నవరాత్రుల తొమ్మిది రాత్రుల ముగింపును సూచిస్తూ, చెడు పై మంచి విజయాన్ని చాటిచెప్పే ఒక ముఖ్యమైన హిందూ పండుగ. ఇది రాక్షస రాజు రావణుడిపై శ్రీరాముడి విజయాన్ని, అలాగే మహిషాసురుడిపై దుర్గాదేవి విజయాన్ని గుర్తుచేస్తుంది. దసరా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత నిస్తుంది, ఈ పండుగలో భాగంగా దేవీ నవరాత్రులను ఆచరిస్తారు, చివరి రోజున విజయదశమిని జరుపుకుంటారు.చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగే దసరా పండగ. మరొకసారి మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## బీఎల్ఎఫ్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వర్టూర్ గ్రామంలోని బహుజన వాడలో నిద్ర

### బీఎల్ఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు









**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకోండూర్ మండలం వర్టూరు గ్రామ దళితులకు కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలనీ బీఎల్ఎఫ్, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ పల్లెనిద్రచేసిన దళితవాడ"బహుజన వాడలో నిద్ర" చేయడం జరిగింది.బీఎల్ఎఫ్ రాష్ట్ర కో–కన్వీనర్ సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు,బీఎల్ఎఫ్ భువనగిరి పార్లమెంట్ కమిటీ కన్వీనర్,కో–కన్వీనర్ లు హజరుకగా దళితులు ఘన స్వాగతం పలకడం జరిగింది. మహిళలు కోలాటలతో, యువకులు డప్పులతో చిన్నారులు డాన్సులు వేస్తూ బీఎల్ఎఫ్,సిపిఎం పార్టీ నాయకత్వానికి స్వాగతం పలకడం జరిగింది.కేసీఆర్ తేదీ:14/04/2008 రోజున పది సంవత్సరాలక్రితం గ్రామానికి వచ్చి పల్లె నిద్రలో భాగంగా నిద్రచేసి వాగ్దానాలు చేయడం జరిగింది.అవి(1) ప్రతి దళిత కుటుంబానికి ఒక బర్రె,ఇంటికి 5000/.రూపాయలు.(2)ఇల్లు లేని దళితులకు మూడు ఎకరాల భూమి.(3)ప్రతి కుటుంబానికి ఇల్లు.ఇచ్చిన వాగ్దానాల అమలు చేయడం కోసం బీఎల్ఎఫ్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాడుదామని పిలుపు నివ్వడం జరిగింది.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకే పెద్దపీట

- వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి
- బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నాయిని అనూష -అశోక్




**తొలి అక్షరం/నెక్కొండ అక్టోబర్ 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చెరువు ముందు తండా గ్రామానికి చెందిన యువకులు అజ్మీరా సుమన్,బానోత్ నరేష్,బానోత్ శ్రీకాంత్,శ్రీను,తిరుమల్, విక్రమ్,రవీందర్,అరవింద్,కిషోర్,సంతోష్, కొయ్యడ అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు నాయిని అనూష – అశోక్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, సమక్షంలో బీజేపీ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో యువతకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి,ప్రజా ప్రతినిధులను చేస్తానని అన్నారు.గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాంపెల్లి రాజగోపాల్,ఏండ్ల సతీష్ ,అన్నబోయిన రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్, దుర్గమ్మ దేవాలయాల ఆవరణంలో మొక్క నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**తొలి అక్షరం/నెక్కొండ అక్టోబర్ 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బంజరపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ధర్మ తండాలోని హనుమాన్ దేవాలయం మరియు దుర్గామాత దేవాలయం ఆవరణంలో వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకొని, ధర్మ తండా వాస్తవ్యులు భూక్య రవికుమార్, సబ్ ఇన్స్పెక్టర్ గంగారం పోలీస్ మరియు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ భూక్య విజయ,రమేష్ వారిచే మర్రి వేప రావి మొక్కలను వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య నాటించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ భూక్యరవికుమార్ మాట్లాడుతూ మా తండాలో ప్రముఖులు దేవాలయములో నిర్మించడం జరిగింది.కానీ ముఖ్యమైన చెట్లు లేవు. ప్రజలకు పక్షులకు ఆక్సిజన్ అందించడానికి కాలుష్యం నివారించడానికి పర్యావరణం పరిరక్షణ కొరకు పాటుపడుతున్న వన ప్రేమికుడు సమ్మయ్య భవిష్యత్ తరాలకు ఉపయోగపడడం కోసం మాతో మొక్కలను నాటించడం సంతోషంగా ఉందని సమ్మయ్య కృషిని అభినందించారు. ఈ సందర్భంగా వనప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ మీ ఇంట్లో రెండు మొక్కలు నాటాలి అన్నారు. మనం నాటిన ఈ మొక్కలు వట వృక్షాలు కావాలని భగవంతుని వేడుకొని ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బంజరపల్లి గ్రామం మాజి సర్పంచ్ బోడ లింగం, తండా నాయకుడు బోడ జమిలాల్,బోడ చందర్లాల్,మాజీ వార్డ్ మెంబర్ భూక్య తిరణాలు,బోడ రవికుమార్, బోడ భాస్కర్,బోడ వీరన్న,భూక్య భద్రు, బోడ వెంకట్రాం,బోడ శ్రీకాంత్ బోడ రాజేష్,భూక్య శ్రావణ్, బోడ రాజేష్,బోడ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మృతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 01:** శ్రీరాం సాగర్ జలాల ప్రధాత, మాజీమంత్రి,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, ప్రియతమ నాయకుడు ఉమ్మడి నల్లగొండ జిల్లా టైగర్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి(73) బుధవారం రాత్రి 10.10 గంటలకు పరమపాదించారని తెలియజేయుటకు చింతిస్తున్నాం. తేదీ.03.10.2025 మధ్యాహ్నం సూర్యాపేట రెడ్ హౌస్ లో అభిమానుల సందర్శనార్థం తేదీ.04.10.2025 రోజున అంత్యక్రియలు నిర్వహింపబడును అని తెలిపిన కాంగ్రెసు నాయకులు.

## ఆలేరు పట్టణంలో తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం పోస్టర్ని విడుదల

- ప్రజా పోరాటల వల్లనే కార్మిలకు, ప్రజలకు న్యాయం జరుగుతుంది
- చిట్యాల శ్వేత తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం కో కన్వీనర్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో బుధవారం రోజున తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం ఆవిర్భావ సభ పోస్టర్ని ఆలేరు కన్వీనర్ గుల్లపల్లి వెంకటేష్ అధ్యక్షతన చిట్యాల శ్వేత ఆవిర్భావ సభ పోస్టర్ని ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమాని ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడుసార్లు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ మరియు అమీత్ షాలు కలిసి ఆర్ఎస్ఎస్ ఏజెండాను కార్పొరేట్ శక్తుల అనుకూల విధానాలను ముందుకు తీసుకెళున్నారని అన్నారు.కార్పొరేట్ శక్తులకు భారతదేశంలో ప్రభుత్వ పరిశ్రమలను నిర్వీర్యం చేసే అదాని అంబానీలకు సంపదను దోచిపెట్టే మార్గం సులభతరం చేశారన్నారు.ప్రభుత్వ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులు ఎల్ఐసి ఎన్టిపిసి రైల్వే విమానం పోర్టులో ఆహ్వానించారని అన్నారు. ఇదేగాక బ్యాంకుల్లో లక్షల కోట్ల రూపాయలు దోచుకుతిన్న ఆదాని,అంబానీలకు రుణాలు మాఫీ చేసారన్నారు.చివరకు ఢిల్లీలో ఎర్రకోటను కూడా కార్పొరేట్ శక్తులకు అప్పాజెప్పారన్నారు. కన్వీనర్ సుద్దాల నాగరాజు మాట్లాడుతూ 1992 లో కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉన్నప్పుడు ఆనాటి ప్రధాని పి వి నరసింహారావు నూతన ఆర్థిక విధానాలను అమల్లులోకి తీసుకరావడం జరిగింది.నూతన ఆర్థిక విధానల్లో భాగంగా కొత్తగా రెగ్యులర్ ఉద్యోగాలకు అవకాశం కల్పించకుండా ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగాల నియామకాలను తీసుకొచ్చారు అన్నారు.ఎన్నో ఏళ్లుగా కార్మికులు సాధించుకున్న 8 గంటల పనిదినాన్ని మళ్లీ ఇప్పుడు పాలిస్తున్న పాలకులు 10 గంటలనుండి 12 గంటలకు సమయాన్ని పెంచుతూ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు, రెగ్యులైజెషన్ చెయ్యాలన్నారు. కనీస వేతనం 26వేయిల రూపాయలు ఇవ్వాలన్నారు. కనీసం వేతన చట్టం అమలు చెయ్యాలి అని కార్మికుల పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రధానమైన డిమాండ్లతో అక్టోబరు 12వ తేదీన జరగబోయే తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం ఆవిర్భావ సభ విజయవంతం చెయ్యాలని ఆటో యూనియన్ కార్మికులు గౌడ సంఘం కార్మికులు గ్రామ పారిశుద్ధ్య కార్మికులు పాల్గోని పిలపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం నాయకులు సుదాగాని శ్రీలత,రచ్చ రామ్ నర్సయ్య, దూడల సిద్దయ్య,దూడల శ్రీనివాస్,మొరిగాడి అశోక్, దూడల వీరస్వామి మొరిగాడి ఉపేందర్, మొరిగాడి శ్రీను, ప్రభాకర్, లింగయ్య, యాదగిరి, నర్సయ్య, బిక్షపతి, సంతోష్, ఉప్పలయ్య, లక్ష్మణ్ మరియు షారజీపేట యూత్ సోదరులు పాల్గొన్నారు.

## ఘనంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించిన కిన్నెర వెంకటేష్

- దుర్గ అమ్మవారి విగ్రదాత నిడిగొండ రంగ



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) అక్టోబర్ 01:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని లక్ష్మి సరస్వతి గాయత్రి దేవి ఆలయం ధర్మకర్త బోనగిరి నరసింహయ్య ఆధ్వర్యంలో ఆలయం పూజారి నరసింహమూర్తి అధ్యక్షతనన్న నవరాత్రి ఉత్సవాలు నిర్వహించిన కిన్నెర వెంకటేష్ వీరి ఆహ్వానం మేరకు దుర్గ అమ్మవారి విగ్రహాన్ని నిడిగొండ రంగ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా.కిన్నెర వెంకటేష్ మాట్లాడుతూ.అమ్మవారి ఆశీస్సులు అందరి మీద ఉండాలని ఆ భగవంతుడు అందరిని కాపాడాలని కోరడం జరిగింది. బుధవారం నవరాత్రులు ముగుస్తున్న సందర్భంగా నిడిగొండ రంగ తుర్పాటి కోటేష్ పస్తం సాంబ ఆధ్వర్యంలో కిన్నెర వెంకటేష్ దంపతులకు సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా.రంగ కోటేష్ సాంబ మాట్లాడుతూ. ఈ నవరాత్రుల్లో మా మిత్రుడు కిన్నెర వెంకటేష్ ఆహ్వానం మేరకు మన బేడ (బుడగ) జంగాలు మిత్రులు దంపతులతో తొమ్మిది రోజులు ఘనంగా పూజలు నిర్వహించేలా చేసిన కిన్నెర వెంకటేష్ దంపతులకు ఈరోజు సన్మానం చేయడం చాలా సంతోషమన్నారు. ప్రతి సంవత్సరం లక్ష్మి సరస్వతి గాయత్రి దేవి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ప్రతి ఒక్కరు కూడా హిందూ ధర్మం కాపాడాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో తుర్పాటి ఉప్పలయ్య, రవి తదితరులు పాల్గొన్నారు

## రావణాసురవధ.. ఏర్పాట్లు పూర్తి..

- వేడుకలకు జిల్లా ఎస్పీ శబరీష్‌కు ఆహ్వానం





**తొలి అక్షరం, ములుగు అక్టోబర్01:** విజయదశమి పండుగను పురస్కరించుకొని నిర్వహించుకునే రావణాసురవధ కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈనెల 2న ములుగులోని సాధన ఉన్నత పాఠశాల సమీపంలోని గ్రౌండ్ లో రావణవధ నిర్వహించనున్నట్లు దర్మజాగరణ రావణ వధ ఉత్సవ సమితి అధ్యక్షుడు గంద్రకోట కుమార్ తెలిపారు. బుధవారం వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన కమిటీ సభ్యులు వేల సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ.. 25సంవత్సరాలుగా రావణాసురవధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అద్భుతమైన ఫైర్ వర్క్స్ తోపాటు మల్లె పందిరి, నాగుపాము బుసకొట్టుట ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా నిర్వహించుకునే రావణ వధకు జిల్లా ఎస్పీ డాక్టర్ పి.శబరీష్ ను ఆహ్వానించామని వెల్లడించారు. ప్రత్యేక సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నామని, జానపద, కూచిపూడి నృత్యాలు, మిమిక్రీ నిర్వహించనున్నామని, అంగరంగ వైభవంగా జరిగే ఉత్సవానికి వేల సంఖ్యలో ప్రజలు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు అనుముల సురేష్, రాసమల్ల శివాజీ, గందే రాజు, చెలుమల్ల రాజేందర్, కొడిపాక మహేందర్, దిడ్డి రాజ్ కుమార్, లావుడియా రమేష్ , పాత్య కుమార్ , పాడియా చంటి తదితరులు పాల్గొన్నారు.

# టిజీవిపి (తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంక్)ను నర్సంపేట వెళ్లే రోడ్డు బ్రిడ్జి సైడ్‌కు మార్చకుండా యధావిధిగానే ఉన్న బిల్డింగ్‌లోనే కొనసాగించాలి

**• తెలంగాణ గిరిజన రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాలోత్ వెంకన్న నాయక్ జాదవ్**



**తొలి అక్షరం/నెక్కొండ అక్టోబర్ 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలనికి గుండెకాయగా ఉన్నటువంటి టీజీవీబీ ( తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంక్ ). గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్వో ఆఫీస్ కి దగ్గర్లో ఉన్నటువంటి బ్యాంకు మరియు బస్టాండ్ కి ఆమడ దూరంలో ఉన్నటువంటి పీజీవీబీ ( తెలంగాణ గ్రామీణ వికాసా బ్యాంక్)బ్యాంకు గా కొనసాగుతుంది. ఈ యొక్క బ్యాంకును ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న నర్సంపేట వెళ్లే రోడ్డు మార్గంలో బ్రిడ్జి దగ్గరికి సొంత ప్రయోజనాల కోసం షిఫ్ట్ చేయాలని కొంతమంది వ్యక్తులు చూస్తున్నారు. ఇట్టి బ్యాంకును షిఫ్ట్ చేయడం వలన ఖాతాదారులకు బస్టాండ్ నుండి ఒక కిలోమీటర్ దూరం ఉండడం వలన రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంటుంది. ముఖ్యంగా వృద్ధులకు మరియు స్త్రీలకు వెళ్లడానికి,రావడానికి చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. ఇట్టి విషయమును తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంకు మేనేజర్ కి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. మేనేజర్ వారు సానుకూలంగా స్పందించి నా పై అధికారులకు తెలియజేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాలోత్,వెంకన్న నాయక్ జాదవ్ మరియు లంబాడి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మాలోత్, దేవేందర్ నాయక్ జాదవ్ , నెక్కొండ మండల అధ్యక్షులు బానోతు నవీన్ నాయక్, మరియు నెక్కొన మండల జనరల్ సెక్రెటరీ లావుడియా రాజేందర్ నాయక్,మరియు జనరల్ సెక్రటరీ భానుతు. రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారిన మారని బతుకులు..

**• బాత్రూంలో వంటగది ఇల్లు లేక వృద్ధురాలి అవస్థలు**



**తొలి అక్షరం/యాదాద్రి, వలిగొండ, సెప్టెంబర్, 10:** వలిగొండ మండలం పరిధిలోని గోపరాజు పల్లి గ్రామంలో చిన్న నరసమ్మ .రామచంద్రయ్య .ఇల్లు లేక బాత్రూం లో వంట చేసుకుంటూ నానా అవస్థలు పడుతున్నది. ఒక చిన్న రూము అది పెంకటేళ్లు. కోతుల బెడద వర్షం వస్తే అంత కురుసుడే .ఎప్పుడు కుల్తదో అనే భయం ఏమి చేయలేక దిక్కు దోచక వేడుకుంటుంది. ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పి. ఇప్పటివరకు ఇవ్వలేదు. ప్రజాపాలనలో దరఖాస్తు పెట్టుకున్నా రాలేదు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ ఇల్లు రావడం లేదు. చుట్టుపక్కల చెట్లు పారు గోడ కూడా లేదు. రాత్రిపూట ఎక్కడ పాములు. తేళ్లు. వస్తాయని భయము. చిన్న గుడిసె అందులో వంట చేసేది అది కూడా కూలిపోయింది. 10 సంవత్సరాలుగా ఇదే బాత్రూంలో వంట చేస్తున్నది. అధికారులకు మనసు రావడం లేదు. ప్రజాప్రతినిధులు దృష్టి సారించి ఇందిరమ్మ పథకం కింద ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నది. కనీసం గుంట భూమి కూడా లేదు. ఇటీవల ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్నా కానీ రాలేదు. అధికారులు నిర్లక్ష్యం వలన ఇల్లు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నది. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి ఇల్లు మంజూరు చేయాలని వేడుకుంటుంది. వర్షం వస్తే అంత కురుసుడే .ఎప్పుడు కుల్తదో అనే భయం ఏమి చేయలేక దిక్కు దోచక వేడుకుంటుంది. ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పి. ఇప్పటివరకు ఇవ్వలేదు. ప్రజాపాలనలో దరఖాస్తు పెట్టుకున్నా రాలేదు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ ఇల్లు రావడం లేదు. చుట్టుపక్కల చెట్లు పారు గోడ కూడా లేదు. రాత్రిపూట ఎక్కడ పాములు. తేళ్లు. వస్తాయని భయము. చిన్న గుడిసె అందులో వంట చేసేది అది కూడా కూలిపోయింది. 10 సంవత్సరాలుగా ఇదే బాత్రూంలో వంట చేస్తున్నది. అధికారులకు మనసు రావడం లేదు. ప్రజాప్రతినిధులు దృష్టి సారించి ఇందిరమ్మ పథకం కింద ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నది. కనీసం గుంట భూమి కూడా లేదు. ఇటీవల ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్నా కానీ రాలేదు. అధికారులు నిర్లక్ష్యం వలన ఇల్లు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నది. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి ఇల్లు మంజూరు చేయాలని వేడుకుంటుంది...

# పోరుకు సిద్ధం కండి.. స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటాలి...

**• సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బి విజయ్ సారథి**






**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 1:** పార్టీ శ్రేణులు ఎన్నికల పోరుకు సిద్ధం కావాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బి విజయ్ సారధి పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా అత్యవసర ఎన్నికల సమావేశం జిల్లా కేంద్రంలోని వీరభవన్ లో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కట్టబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాబోతున్న ఎంపీటీసీ, జడ్పిటిసి,గ్రామపంచాయతీ ఎన్నికలకు జిల్లాలోని కార్యకర్తలు సన్నద్ధం కావాలన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ తో సయోధ్యకుదురుచుకొని ముందుకు పోయామన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ తో సయోధ్య కై చర్చలుజరుగుతున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో కార్యకర్తలు పూర్తిస్థాయిలో ఎన్నికలకు సన్నద్ధం కావాలని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మలిదశ తెలంగాణ ఉద్యమం మానుకోట జిల్లా ఉద్యమం అనునిత్యం మానుకోట ప్రజా ఉద్యోగ కార్మిక రైతాంగ విద్యార్థుల సమస్యలపై అనునిత్యం పోరాడుతున్నామని సిపిఐ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. నిత్యం ప్రజల కోసం ఉద్యమించే సిపిఐ అభ్యర్థుల కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బి అజయ్ సారధి రెడ్డి నల్లు సుధాకర్ రెడ్డి కట్టెబోయిన శ్రీనివాస్ మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ నాయకులు పెరుగు కుమార్ కట్లోజు పాండురంగ చారి చింతకుంట్ల వెంకన్న వరిపల్లి వెంకన్న కరణం రాజన్న నెల్లూరు నాగేశ్వరరావు తండ సందీప్ చొప్పరి శేఖర్ సారిక శ్రీనివాస్ మారగాని బాలకృష్ణ జంపాల వెంకన్న తురక రమేష్ బైస స్వామి మాలోతు రవీందర్ వీరవెల్లి రవి కొమ్ము నారాయణ తూటి వెంకటరెడ్డి లక్ష్మణ్ పాల్గొన్నారు.

# పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చర్యలు...

**జిల్లాలో రెండు విడతలగా ఎన్నికలు**

**కోర్టు ఆదేశాల మేరకు మంగపేట మండలంలో ఎన్నికలు నిలిపివేత.**

**స్థానిక సంస్థల ఎన్నికలపై మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్.**




**తొలి అక్షరం, ములుగు అక్టోబర్ 01 :** ములుగు జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. బుదవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలను రెండు విడతలలో, గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమీషనర్ షెడ్యూల్ విడుదల చేసిందని, అదే ప్రకారం ములుగు జిల్లాలో ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున గ్రామీణ ప్రాంతాల్లో ఎం.సి.సి. కోడ్ అమలు కావడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో మొత్తం 9 మండలాల్లో 146 గ్రామ పంచాయతీలు, 1290 వార్డులు, 87 షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, 59నాన్ షెడ్యూల్డ్ ప్రాంతం గ్రా పంచాయతీలు, జిల్లా వ్యాప్తంగా 1306 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు, 217 పోలింగ్ లోకేషన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎం.సి.సి. కోడ్ అమలులో భాగంగా 11 ఎఫ్.ఎస్.టి,06 ఎస్.ఎస్.టి. టీములను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 10 జెడ్పిటిసి స్థానాలకు 03 ఎస్టీ, 04 ఎస్సీ, 01 బీసీ, 01అన్ రిజర్వ్ క్యాటగిరి కేటాయించామని, 69 ఎంపీటీసీ స్థానాల్లో 22 ఎస్టీ, 06 ఎస్సీ, 22 బీసి, 19 అన్ రిజర్వ్ క్యాటగిరి కేటాయించామని, 09 ఎంపీపీ స్థానాల్లో 04 ఎస్టీ , 01ఎస్సీ, 03 బీసి, 01 అన్ రిజర్వ్ క్యాటగిరిలో కేటాయించామని అన్నారు.జులై 10 వరకు నమోదు అయిన ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 110838 మహిళలు 118299 ఇతరులు 22 మంది కలిపి మొత్తం 229159, మంది ఓటు వేసే అవకాశం ఉందని, ప్రతి విడతలో గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్, పరిశీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేస్తున్నారని, పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయిస్తామని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.స్క్రూటినీ చేసిన తర్వాత అప్పీల్ కు అవకాశం కల్పించి డిస్పోజల్ కొరకు ఒక రోజు కేటాయించడం జరిగిందని, సోమవారం నుండి ఎం.సి.సి. అమలులోకి రావడం జరిగిందని, ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలని, పోలీస్ బందోబస్తు కూడా తగినంతగా ఉన్నదని, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని కలెక్టరేట్ కార్యాలయంలో 24 గంటలు పని చేసే విధంగా కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని, ఎన్నికల నిర్వహణపై ఎవరైనా ఫిర్యాదు చేయాలన్న పక్షంలో టోల్ ఫ్రీ నెంబర్ కు 18004257109 ఫోన్ చేయాలని సూచించారు. ఓటర్లను భయాం దోళనలకు గురి చేస్తే చర్యలు తప్పవని, పక్షపాతం లేకుండా నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.డి. రఫిక్, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కదిలిన ఆశావాదులు...

**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్న నేతలు**

**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 01 :** స్థానిక సంస్థల ఎన్నికల దిశగా కౌంట్‌డౌన్ మొదలైనట్టే కనిపిస్తోంది. గ్రామీణ ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషించే ఎంపీటీసీ, జడ్పీటీసీ పదవుల కోసం ఇప్పటికే ఆశావహుల కదలికలు వేగం పుంజుకుంటున్నాయి. గ్రామస్థాయి నుంచి మండల, జిల్లా స్థాయిల వరకూ నాయకులు తమ బలగాలను చురుకుగా మోహరించు కుంటూ, రాజకీయ సమీకరణాలను బలపరచే పనిలో నిమగ్నమయ్యారు. ఈ సారి ఎవరు పార్టీ అభ్యర్థులవుతారు? ఎవరి పేరు బరిలోకి దిగుతుందనే ఆసక్తి గట్టిగా నెలకొంది. స్థానిక ఆధిపత్యం, వర్గ ప్రభావం, సామాజిక సమీకరణాలు, వ్యక్తిగత ప్రజాదరణ వంటి అంశాలు గెలుపు ఓటముల్లో ప్రధాన భూమిక పోషించనున్నాయి. **మండల రాజకీయాల్లో హోరెత్తుతున్న పోటీ** మండల స్థాయిలో ప్రధాన పార్టీల నేతలు తమ శక్తిని ప్రదర్శిస్తున్నారు. పార్టీ టికెట్ కోసం తీవ్ర పోటీ నెలకొనగా, గత పంచాయతీ ఎన్నికల్లో ప్రతిభ చూపినవారికి ఈసారి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. జడ్పీటీసీ స్థానాల కోసం యువ నాయకులు కూడా ఆసక్తి కనబరుస్తూ, కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారు. మాజీ ప్రజాప్రతినిధులు మళ్లీ రాజకీయ రంగంలోకి రీఎంట్రీ ఇస్తుండగా, కొత్త నాయకులు కూడా తమ సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, సామాజిక సమావేశాలు, కుల–వర్గ సమీక్షల్లో పాల్గొంటూ తమ ప్రభావాన్ని నిరూపించేందుకు నాయకులు వ్యూహాత్మకంగా కదులుతున్నారు.గ్రామస్థాయిలో ఓటు బ్యాంకు బలాన్ని బట్టి జడ్పీటీసీ అభ్యర్థుల విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. మహిళా రిజర్వేషన్లు, సామాజిక సమీకరణాలు ఈ ఎన్నికల్లో కీలకంగా మారాయి. మహిళా నాయకులు కూడా తమ ఉనికిని చాటేందుకు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు. **ప్రత్యేక ఆకర్షణలు... వినూత్న సేవలు** పాత నేతల రీఎంట్రీ, యువ నాయకత్వం ఉద్ధృతి, కుల వర్గ సమీకరణాల సమ్మేళనం ఈ ఎన్నికలను రసవత్తరంగా మార్చాయి. రిజర్వేషన్ల కారణంగా కొందరు నాయకులు నిరాశలో ఉండగా, మరికొందరు వినూత్న సేవా కార్యక్రమాలతో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. సంవత్సరాలుగా ఓటర్లను ఆకర్షించేందుకు ఖర్చు చేశాం, కానీ ఫలితం ఏమిటి? అని కొందరు నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **ఓటర్ల చేతిలోనే అధికారం** ఎన్నికలు ఎంత హోరాహోరీగా సాగినా, విజయం ఓటర్ల చేతుల్లోనే ఉంది. సమర్థవంతమైన, అభివృద్ధి కమిట్‌మెంట్ ఉన్న నాయకత్వాన్ని ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రజలదే. యువత ముందుండి, పారదర్శకత, అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చే నాయకులను ఎంచుకోవాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. ఈ ఎన్నికలు కేవలం అధికార పోరు కాదు,గ్రామీణ ప్రజాస్వామ్యంలో నూతన శకానికి నాంది పలికే అవకాశం కావాలి.



# మంత్రి సీతక్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**కన్నాయిగూడెం మండలంలో బిఆర్ఎస్, బీజేపీ వివిధ పార్టీలను వీడి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరినా కన్నాయిగూడెం మండల నాయకులు**

**పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించిన మంత్రివర్యులు సీతక్క**







**తొలి అక్షరం/ములుగు, అక్టోబర్ 01 :** ములుగు జిల్లాకన్నాయిగూడెంమండలంలో ,బుట్టాయిగూడెం, ఐలాపురం లో బుధవారం , బిఆర్ఎస్ బీజేపీ పార్టీలను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినా కన్నాయిగూడెం మండల నాయకులు పార్టీలో చేరినవారికి ఏటూరునాగారం మండల పరిధిలో పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి సీతక్క మరియు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ వీరికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన మంత్రివర్యులు సీతక్క ములుగు డీసీసీ అధ్యక్షులుసీతక్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో చాలా గొప్ప గొప్ప పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డ్స్, సన్నబియ్యం, విద్య, వైద్యం, ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ గారు విడుదల చేయనున్నారు అందరూ కలిసి మెలిసి కాంగ్రేస్ పార్టీ ప్రవేశపెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెల్లాలి అర్హులైన వారందరికీ ప్రభుత్వం నుండి విడుదలైన ప్రతి పథకం అందజేస్తాం, అని కోరారు.ఈ కార్యక్రమం కన్నాయిగూడెం మండల అధ్యక్షులు ఎండీ, అప్సర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు, sc st అట్రాసిటీ కమిటీ మెంబెర్ సునార్కని రాంబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చేర్ప పగిడయ్య,మండల యూత్ అధ్యక్షులు బోట నాగేష్, కాంగ్రేస్ సీనియర్ నాయకులు పీరేలా, భాస్కర్, కోడె తిరుపతి, కిసాన్ కాంగ్రేస్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు sk యాకుబ్, జిల్లా నాయకులు శోభన్, మండల యూత్ నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్నారం గ్రామంలో మహిషాసురమర్దినీ దేవిగా పూజలు అందుకున్న అమ్మవారు

**- కొండూరు శంకర్ భవాని**





**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 1:**ఎన్నారం గ్రామంలో మహిసాసుర మర్దిని దేవిగా అమ్మవారు పూజలు అందుకున్నారు దంపతులు అంబాల నరసింహ దంపతులు మరియు పలుచం కనకయ్యదంపతులు పూజలో పాల్గొన్నారు కమిటీ సభ్యులు సురేష్ నరేష్ శేఖర్ అంబికా వైష్ణవి వసంత శ్రీనివాస్ యోగానంద శివ మల్లేష్ గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు

## అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా...

**నాణ్యమైన విద్య నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేస్తా...**

**ఇంద్రపాలనగరం గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు**

**గ్రామ శాఖ అధ్యక్షులు ఇంద్రపాలనగరం గర్దాసు విక్రమ్**



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 1:**ఇంద్రపాలనగరం గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలుఈ దసరా పండుగను గ్రామ ప్రజలు ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని ఆ దుర్గామా త అమ్మవారు గ్రామాన్ని చల్లగా చూడాలని గ్రామంలో ప్రతి ఒక్కరు ఆనందంగా ఆరోగ్యంగా ఆర్థికంగా ఉండాలని మనస్ఫూ ర్తిగా దుర్గామాతను వేడుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలిపినారు

## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, డా. సి లక్ష్మారెడ్డి మాతృమూర్తి చర్లకోల లక్ష్మమ్మ మృతి

**- ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 01:** బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, డా. సి లక్ష్మారెడ్డి గారి మాతృమూర్తి చర్లకోల లక్ష్మమ్మ మృతి సందర్భంగా లక్ష్మారెడ్డి గారికి , వారి కుటుంబ సభ్యులకు షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఇలాంటి కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని, లక్ష్మమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ జన్మదినం

**- షాద్ నగర్‌లో పేదలకు పండ్లు, నగదు పంపిణీ చేసిన బీసీ సేన**

**తొలి అక్షరం/షాద్ నగర్,అక్టోబర్ 01:** జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం షాద్ నగర్ లో పట్టణంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ?షాద్ నగర్ నియోజకవర్గం బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా కత్తి చంద్రశేఖర అప్ప మరియు ఇతర బీసీ సేన నాయకులు షాద్ నగర్‌లోని పేద ప్రజలకు పండ్లు, వాటర్ బాటిల్స్ మరియు నగదును పంపిణీ చేశారు. ?జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.



## భవాని మాత ఆశీస్సులతో సకల జనులు సంతోషంగా ఉండాలి

**● మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ● ఎలికట్ట భవాని మాత దేవాలయంలో అమ్మవారి పల్లకి సేవలో పాల్గొన్న అంజయ్య యాదవ్**

**● శరనవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్న అంజయ్యయాదవ్ ,బీఆర్ఎస్ శ్రేణులు**





**తొలి అక్షరం/షాద్ నగర్,అక్టోబర్01:** ఎలికట్ట భవాని మాత ఆశీస్సులతో సకలజనులు సంతోషంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆకాంక్షించారు. బుధవారం ఉదయం దేవాలయ ప్రాంగణంలో అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మాట్లాడారు. ఎల్లికట్ట భవాని మాత అమ్మవారు స్వయంగా వెలిసిన శక్తి స్వరూపిణి అని, అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలుస్తే మంచి జరగడంతో పాటు మన జీవన విధానంలో మార్పు వస్తుందని పేర్కొన్నారు. దేవాలయ ప్రాంగణంలో గత కొన్ని రోజులుగా శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించడం సంతోషకరమని చెప్పారు. పల్లకి సేవలో పాల్గొనే ప్రతి భక్తునికి అమ్మవారి అనుగ్రహం ఉంటుందని, అన్ని వర్గాల ప్రజలు తమ ఇష్టదైవాన్ని నిత్యం పూజిస్తూ భక్తి మార్గాన నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బెంది శ్రీనివాస్ రెడ్డి, వంకాయల నారాయణరెడ్డి, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచ్ సాయి ప్రసాద్, యాదయ్య, మాజీ కౌన్సిలర్లు మహేశ్వరి, జూపల్లి శంకర్, చిన్న యాదగిరి, దేవాలయ మాజీ చైర్మన్ కృష్ణయ్య, నాయకులు వీరేశం గుప్తా, రవి యాదవ్, సంజీవయ్య, తుమ్మల జగన్, మేడిపల్లి యాదయ్య, రామస్వామి, అశోక్ గౌడ్, పరమేష్ రెడ్డి, నరేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## సిపిఐ జాతీయ సమితి సభ్యునిగా పాలమాకుల జంగయ్య ఏకగ్రీవ ఎన్నిక


**- పార్టీ ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణంలో ఘన సన్మానం**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 01:** పంజాబ్ రాజధాని చండీగర్ వేదికగా సెప్టెంబర్ 21 నుండి 25 వరకు జరిగిన సిపిఐ జాతీయ మహాసభలలో రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యదర్శి పాలమాకుల జంగయ్య జాతీయ సమితి సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ఎన్నిక పట్ల జిల్లా పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ?జాతీయ సమితి సభ్యునిగా ఎన్నికైన పాలమాకుల జంగయ్యను బుధవారం షాద్ నగర్ పట్టణంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. శాలువాలతో ఆయనను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ?ఈ సందర్భంగా సన్మాన గ్రహీత పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ.. తనను జాతీయ సమితి సభ్యునిగా ఎన్నుకున్న జాతీయ నాయకులకు, రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో కమ్యూనిస్టు పార్టీని మరింత విస్తరించడానికి, అభివృద్ధి పరచడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పార్టీ కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు, గుజ్జుల జంగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గం కో కన్వీనర్ ఎం. శ్రీను, మండల కార్యదర్శిలు వెంకటేష్, గోవిందు, గడ్డం జంగయ్య, బి. నర్సింలు, లింగం నాయక్, డి. ఎల్లయ్య తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉప్పలపహడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెసు పార్టీలోకి భారీగా చేరికలు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో,అక్టోబరు 01:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఉప్పలపహాడ్ గ్రామం బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చిన్నం బీరప్ప 20 మంది బిఆర్ఎస్ కార్యకర్తలతో మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది. ఇంత పెద్ద ఎత్తున చిన్నం బీరప్ప బృందం పార్టీలో చేరడం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున వారికి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి,కార్యనిర్వాహక అధ్యక్షుడు ముద్దసానీ సిద్దయ్య గౌడ్, తాజామాజీ జడ్పీటీసీ కోడిత్యాల నరేందర్ గుప్తా,తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్,తాజామాజీ ఎంపిటిసి మిర్యాల వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ఉప్పలపహాడ్ నాయకులు, పాల్గొనడం జరిగింది.




## రాజస్థానీ సమాజ్ మంచి మనసును చాటుకుంది

**● షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ.**

**● సేవ చేయడానికి అందరూ ముందుకు రావాలి: సీఐ విజయ్ కుమార్**

**● మున్సిపల్ సిబ్బందికి నూతన వస్త్రాలు పంపిణీ చేసిన రాజస్థానీ సమాజ్**

**● మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు స్వీకరించిన సిబ్బంది**





**తొలి అక్షరం/షాద్ నగర్,అక్టోబర్ 01:** షాద్ నగర్ మున్సిపల్ సిబ్బందికి రాజస్థానీ సమాజ్ సభ్యులు నూతన వస్త్రాలు పంపిణీ చేసి తమ మంచి మనస్సును చాటుకున్నారని ఏసీపీ లక్ష్మీనారాయణ అన్నారు. దసరా పర్వదినోత్సవం సందర్భంగా షాద్ నగర్ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం రాజస్థానీ సమాజ్ సభ్యులు 180 మంది మున్సిపల్ సిబ్బందికి నూతన వస్త్రాలను అందజేశారు. మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ, సిఐ విజయ్ కుమారులు ముఖ్య అతిథులుగా హాజరై కమిషనర్ సునీత రెడ్డితో కలిసి సిబ్బందికి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. దసరా పండుగ సందర్భంగా మున్సిపల్ కార్మికులకు కానుకలు రాజస్థానీ సమాజ్ సభ్యులు అందజేసి తమ మంచి మనస్సును చాటుకున్నారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే కార్మికులకు నూతన వస్త్రాలను అందజేయడం అభినందనీయమని ఆయన కొనియాడారు. అదేవిధంగా సిఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ... మానవసేవే మాధవసేవ అనే దానికి రాజస్థానీ సమాజ్ సభ్యులు చేసిన ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా చాలామందికి మేలు జరుగుతుందన్నారు. అదేవిధంగా సమాజానికి సేవ చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన సూచించారు. అనంతరం రాజస్థానీ సమాజ్ సభ్యులు మాట్లాడుతూ... గత 30 సంవత్సరాలుగా రామ్ మందిర్ లో దేవీ నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహించి, తొమ్మిదవ రోజు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగా ఈ ఏడాది మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాలను అందజేయాలని రాజస్థానీ సమాజ్ సభ్యులందరూ కలిసి నిర్ణయం తీసుకొని ముందుకు వచ్చామని వారు తెలిపారు. సుమారు 180 మంది మున్సిపల్ కార్మికులకు, సిబ్బందికి నూతన వస్త్రాలు అందజేశామని, ఈ కార్యక్రమం చేపట్టడం వల్ల చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం షాద్నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ ను, సీఐ విజయకుమార్ ను, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి లను వారు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజస్థానీ సేవా సంఘ్ అధ్యక్షులు కైలాస్ చౌదరి, రాధేశ్యామ్ గోర్, కమల్ కిషోర్ శర్మ, రమేష్ చంద్ర అగర్వాల్, సంఘన్ చంద్, భవాన్ లాల్, సర్దార్ రాజేందర్, రాజస్థానీ సంఘ్ మహిళా అధ్యక్షురాలు సుందర్ బాయ్, యువకులు రాజు చౌదరి, గజేందర్ గోర్, మనీష్ గోర్, పవన్ కుమార్ తదితర రాజస్థానీ సంఘ్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని ఆరాధిస్తే జ్ఞాన,మోక్ష ప్రాప్తి లభిస్తుంది

**ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి**

**కొత్తూరులో దుర్గామాత మండపాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన నవీన్ రెడ్డి**

**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్**





**తొలి అక్షరం/కొత్తూరు,అక్టోబర్ 01:** దుర్గామాత అమ్మవారిని ఆరాధిస్తే జ్ఞాన,మోక్ష ప్రాప్తి లభిస్తుందని ఎమ్మెల్సీ నాగరికుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.కొత్తూరు మున్సిపాలిటీలో జై భవాని సేవా సమితి యూత్ శ్రీనివాస్ రెడ్డి,యాదగిరి చారి,గణేష్ గౌడ్,కటికే జాంగిర్,బండి కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగరికుంట నవీన్ కుమార్ రెడ్డి దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నవరాత్రుల్లో నిత్యం అమ్మవారిని కొలిస్తే ఆత్మశుద్ధి అవుతుందని, పాపాలు క్షీణిస్తాయని పేర్కొన్నారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలలో అత్యంత భక్తిశ్రద్ధలతో కూడిన ఉత్సవాలు నిర్వహించే ఏకైక పర్వదినాలు దసరా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు చెప్పారు. అమ్మవారిని ఆరాధించడంతోపాటు మహిళలను గౌరవిస్తూ, వారి గొప్పతనాన్ని సమాజానికి చాటే విధంగా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను జరుపుకుంటామని చెప్పారు. తెలంగాణ మహిళలంతా సంతోషంగా బతుకమ్మను వాడి మన సంస్కృతికి నిలువెత్తు నిదర్శనం గా నిలుస్తారని, ప్రతి పండుగలో మహిళలను గొప్పగా చూపే కార్యక్రమాలు ఉండడం మన తెలంగాణ ప్రత్యేకత అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మునిసిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్,కౌన్సిలర్ మాదారం నరసింహులు గౌడ్,నాయకులు శ్రీనివాస్ రెడ్డి,బండి క్రిష్ణ,యాదగిరి చారి,జి.గణేష్ గౌడ్,శివ చారి,సాగర్ అనిల్ మరియు జై భవాని యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల కలలకు అనుమాండ్ల మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ అండ

- పేదింటి బిడ్డలకు ఉన్నత విద్యా తోడు
- రాజకీయాలకు అతీతంగా సేవ
- ప్రతి పేద విద్యార్థికి అండగా నిలవడమే ట్రస్ట్ లక్ష్యం
- ఎంబీబీఎస్ విద్యార్థులకు ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి చేయూత

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో/తొర్రూరు ప్రతినిధి(పస్తం సాంబ),అక్టోబర్1:** పాలకుర్తి నియోజకవర్గంలో పేదరికంలో ఉండి అత్యంత ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు తొర్రూరు ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి స్థాపించిన అనుమాండ్ల మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆశాదీపంగా నిలుస్తోంది.తాజాగా వైద్య విద్యలో సీట్లు సాధించిన ఇద్దరు ప్రతిభావంతులను ఆయన ఘనంగా సన్మానించి, వారి ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం అందించారు. **వైద్య విద్యార్థులకు ఆసరా:** తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు నీట్ యూజీ 2025 పరీక్షలో మెరుగైన ర్యాంకులు సాధించి ప్రభుత్వ మెడికల్ సీట్లను దక్కించుకున్నారు. అతియా తరన్నుమ్ నీట్ యూజీలో 509 మార్కులు సాధించి, వరంగల్‌లోని ప్రతిష్టాత్మక కాకతీయ మెడికల్ కాలేజ్‌లో (కేఎంసీ) ఎంబీబీఎస్ ప్రభుత్వ సీటును పొందింది. ధర్మారపు లోకేష్ ఈ విద్యార్థి గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, మంచిర్యాలలో ఎంబీబీఎస్ ప్రభుత్వ సీటు సాధించారు. ఈ ఇద్దరి ప్రతిభ గురించి తెలుసుకున్న అనుమాండ్ల తిరుపతి రెడ్డి వెంటనే వారిని ప్రత్యేకంగా కలిసి,శాలువా కప్పి సన్మానించారు.అనంతరం వారి వైద్య విద్య ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనసాగేందుకు గాను అనుమాండ్ల మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా భారీ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. **వారి పట్టుదల మరెందరికో స్ఫూర్తి:** ఈ సందర్భంగా అనుమాండ్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ...ఎంబీబీఎస్ సీటు సాధించడం ఎంత కష్టమో తెలిసిందేనని అలాంటి కష్టాలను, ఇబ్బందులను ఎదుర్కొని ఈ విద్యార్థులు తమ తల్లిదండ్రుల కలను నెరవేర్చారని కొనియాడారు.వారి అంకితభావం,పట్టుదలను పాలకుర్తి నియోజకవర్గంలోని విద్యార్థులంతా స్ఫూర్తిగా తీసుకోవాలని ఆకాంక్షించారు.మరింత మంది విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, తమ ఊరికి, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.**ట్రస్ట్ ద్వారా నిరంతర సహాయం:** ఏ పేద విద్యార్థి అయినా ఉన్నత చదువులు చదివే అవకాశం వస్తే, వారి ఆర్థిక పరిస్థితి అడ్డు రాకూడదనే లక్ష్యంతో అనుమాండ్ల మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుండి సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. పేదరికం కారణంగా ఏ ఒక్క ప్రతిభావంతుడి చదువు ఆగిపోకూడదు అనే లక్ష్యంతోనే తమ ట్రస్ట్‌ను స్థాపించినట్లు స్పష్టం చేశారు. ఏ పేద విద్యార్థి అయినా, ఎంత కష్టపడి చదివి ఉన్నత చదువులకు, వృత్తి విద్యా కోర్సులకు (మెడిసిన్, ఇంజినీరింగ్ వంటివి) అవకాశం సాధించినా, వారి ఆర్థిక పరిస్థితి ఆ లక్ష్యానికి అడ్డురాకుండా ట్రస్ట్ పూర్తి అండగా నిలుస్తుందన్నారు. విద్యార్థికి అవసరమైన ఫీజులు, పుస్తకాలు, ఇతర ఖర్చులను భరించి, వారు పూర్తి ఏకాగ్రతతో తమ విద్యను కొనసాగించేలా చూడటం తమ ట్రస్ట్ ముఖ్య సంకల్పం అని ఆయన తెలిపారు. ఈ నిరంతర సేవ ద్వారా పాలకుర్తి నియోజకవర్గం నుండి మరింత మంది విద్యార్థులు డాక్టర్లు, ఇంజినీర్లుగా ఎదిగి, సమాజానికి మంచి సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.











## అశోక్ గౌడ్‌కు ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా లీగల్ సెల్ బాధ్యతలు...

**తొలి అక్షరం/కరీంనగర్,అక్టోబర్01:** స్థానిక మంకమ్మతోట లోనీ టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నివాసానికి బుధవారం డిసిసి లీగల్ సెల్ మీడియా కన్వీనర్ కొత్త ప్రకాశ్, వైస్ ప్రెసిడెంట్ కొత్త నర్సింహ రెడ్డి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పంజాల కుమార స్వామి కలిసి ముందస్తు విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో అశోక్ గౌడ్ ఉన్నత స్థాయి పదవులు చేపట్టాలని ఆశిస్తున్నామన్నారు.

## ఖానాపూరం మండల ప్రజలకు దసరా,గాంధీ జయంతి శుభాకాంక్షలు

### దసరాకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలి: ఎస్ఐ సిహెచ్ రఘుపతి...




**తొలి అక్షరం/ఖానాపురం అక్టోబర్ 01:** ఖానాపురం మండలంలోని గ్రామాలలో నేడు జరగబోయే దసరా కార్యక్రమాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు ఖానాపురం ఎస్ఐ సిహెచ్ రఘుపతి తెలిపారు. అలాగే గాంధీ జయంతి సందర్భంగా ప్రజలందరికీ గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ వారు మాట్లాడుతూ మద్యం మాంసం అన్నిటికి దూరంగా ఉండి స్నేహ సంబంధాలతో కలిసి మొలిసి ఉండాలని, దసరా పండుగను మండల ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరిగిన చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని అన్నారు.

## దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలకు పోనుగోటి రూ. 55 వేలు విరాళం

**తొలి అక్షరం/వెల్గటూర్, సెప్టెంబర్ 01:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పైడిపల్లి గ్రామంలో బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలకు వెల్గటూర్ మాజీ ఎం.పీ.పీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొనుగోటీ శ్రీనివాసరావు (పీ.ఎస్.ఆర్) 55వేల రుపాయలను బుధవారం విరాళంగా అందజేశారు. ఉత్సవ కమిటి సభ్యుల దుర్గ మాత విగ్రహం కావాలని పోనుగోటి శ్రీనివాస్ రావు దృష్టికి తీసుకు రాగా ఆయన తక్షణమే స్పందించి రూ.55 వేలు కమిటీ సభ్యులకు అంద జేసి హైందవ ధర్మ పరిరక్షణ పట్ల తనకు ఉన్న గౌరవాన్ని చాటుకున్నారు.



మండలంలోని ఏ గ్రామంలో నైన ఆపద ఉండి సహాయం కావాలని కోరిన వారందరికి ఆర్థికంగా అండగా నిలుస్తున్నారు. మండలంలోని యువతకు సహాయ సహకారాలు అందిస్తూ అందరికీ పీఎస్ఆర్ ఆదర్శంగా నిలుస్తున్నారు. తొలి సారిగా అడిగిన వెంటనే అమ్మవారి విగ్రహ దాతగ మాకు విరాళం అందించి వెన్ను దన్నుగా నిలిచిన పీ.ఎస్.ఆర్ కు గ్రామానికి చెందిన బజరంగ్దళ్ యూత్ సభ్యులు జక్కుల శేఖర్, ఉడుత మధు రాజేష్ మహిళలు కృత్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యుజే (ఐ.జే.యూ ) స్టేట్ కౌన్సిల్ నంబర్ నక్క లక్ష్మణ్ యాదవ్,మాజీ సర్పంచ్ గోపు పోచయ్య, జూపాక కిరణ్,బయ్య సాగర్,రాపాక మహేందర్,వకుళ భరణం సత్యం,తదితరులు పాల్గొన్నారు.


## రామన్నపేట మండల ప్రజలకు పల్లివాడ గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

### - కంభంపాటి శ్రీనివాసులు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రామన్నపేట



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 1:** రామన్నపేట మండల ప్రజలకు పల్లివాడ గ్రామ ప్రజలకు వివిధ శాఖల అధికారులకు వివిధ పార్టీల నాయకులకు దసరా శుభాకాంక్షలు ఆ దుర్గామాత అమ్మవారి ఆశీస్సులతో మండల ప్రజలుఆరోగ్యంగా ఆర్థికంగా ఆనందంగా ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ ప్రజలు అవకాశం కల్పిస్తే గ్రామంలో అన్ని పార్టీల నాయకులను కలుపుకొని గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపినారు

## యాదాద్రి జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు

### కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల రవి)

### సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 1:** యాదాద్రి జిల్లా ప్రజలకు వివిధ మండలాల పరిసర గ్రామల ప్రజలకు సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ దసరా శుభాకాంక్షలు తెలిపినారు యాదాద్రి జిల్లా ప్రజలకు వివిధ మండలాల పరిసర గ్రామల ప్రజలు దసరా పండుగను మంచిగా జరుపుకోవాలని వారికి శుభాకాంక్షలు తెలిపినారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పరకాల అంజయ్య గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు గంగాపురం యాదయ్య గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల.మల్లేష్ గౌడ్ కట్టెకోల హనుమంతు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## రామన్నపేట మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు


### - డి నాగరాజు రామన్నపేట ఎస్సై




**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 1:** రామన్నపేట మండల ప్రజలకు వివిధ గ్రామల ప్రజలకు అధికారులకు వివిధ పార్టీల నాయకులకు దసరా పండుగ శుభాకాంక్షలు దసరా పండుగను మీరు మీ కుటుంబ సభ్యులు ఆనందంగా జరుపుకోవాలని తెలిపినారుదసరా పండుగ సందర్భంగా గ్రామాల్లో ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపినారు

## రామన్నపేట మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు

### - నోముల శంకర్ తొలి అక్షరం రిపోర్టర్ రామన్నపేట



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 1:** రామన్నపేట మండల ప్రజలకు వివిధ గ్రామాల ప్రజలకు తోటి పత్రిక మిత్రులకు వివిధ శాఖల అధికారులకు వివిధ పార్టీల నాయకులకు ఆడపడుచులకు విద్యార్థి సంఘం నాయకులకు సామాజిక కార్యకర్తలకు దసరా శుభాకాంక్షలు తెలిపినారు అతి తక్కువ కాలంలో రామన్నపేటలో తొలి అక్షరం దినపత్రికను మొదటి స్థానంలో నిలిపిన ప్రతి ఒక్క పాఠకులకుహృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ప్రతి ఒక్కరూ ఆనందంగా ఆర్థికంగా ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూనేటి పత్రిక రంగంలో నెంబర్ వన్ స్థానంలో నన్ను ఉంచినందుకు మీ అందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే రోజుల్లో రామన్న పేట ప్రత్యేక నియోజకవర్గం ఏర్పాటు కోసం రామన్నపేటలో వంద పడకల హాస్పిటల్ ఏర్పాటు కోసం రామన్నపేటలో ఇంటర్నేష్నల్ విద్యా విధానంతో కూడిన అత్యాధునికమైన ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయడం కోసం నాణ్యమైన విద్య నాణ్యమైన వైద్యం లక్ష్యంగా మీ తొలి అక్షరం పత్రిక పని చేస్తుంది అని ఈ దసరా పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ మీ తొలి అక్షరం రిపోర్ట్

## స్వతంత్ర సమరానికి ఉత్తేజం కలిగించిన
# జ్వాల మన్నెబోయిన

- కార్మిక జనపక్ష నాయకులు మరవలేని మనిషి మన్నెబోయిన నర్సింలు యాదవ్
- కార్మిక జనపక్ష నాయకుడు మన్నెబోయిన నర్సింలు యాదవ్ 50వ వర్ధంతి వేడుకలు
- తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి.కృష్ణా యాదవ్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్1:** కార్మిక జనపక్ష నాయకులు మరవలేని మనిషి మన్నెబోయిన నర్సింలు యాదవ్ 50వ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టిజిఓ) హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి.కృష్ణా యాదవ్ మాట్లాడుతూ.. మన్నెబోయిన నర్సింలు యాదవ్ ను తెలుగు జాతి ఎప్పటికీ మరవదని కొనియాడారు. **అగ్ని కణం 'మన్నెబోయిన':** స్వతంత్ర సమరానికి తన ఊపిరితో ఉత్తేజం కలిగించిన జ్వాల మన్నెబోయిన నర్సింలు యాదవ్ అని కృష్ణా యాదవ్ అన్నారు.ఎప్పటికీ ఆరని అగ్ని కణం,అగ్ని గుండం 'మన్నెబోయిన"' అంటూ ఎం.బి. కృష్ణా యాదవ్ తదితరులు ఆయన సేవలను అభివర్ణించారు. మన్నెబోయిన నర్సింలు యాదవ్ సేవలను హైదరాబాద్ ప్రజలు, ముఖ్యంగా అడిక్‌మెట్ ప్రజలు జీవితకాలం గుర్తుంచుకుంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నెబోయిన నర్సింలు యాదవ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.వారిలో మాజీ టీఎన్జీవో రాష్ట్ర నాయకులు ఎం.గోపాల్ యాదవ్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.బి.విజయ్ కుమార్ యాదవ్,ఎన్నారై ఎం.వెంకటేశ్వర్లు యాదవ్, టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మన్యబోయిన కృష్ణా యాదవ్,కూతుళ్లు జి.భారతి, మారం పుష్పలత, జై వసంత యాదవ్,మాజీ తెలంగాణ ఉమెన్ టీచర్ ఫెడరేషన్ నాయకురాలు ఎం.రేణుక యాదవ్,ఎం. ఉమ యాదవ్,హేమలత యాదవ్,ఎం.అజయ్ కుమార్ యాదవ్,జ.ప్రేమ్ కుమార్ యాదవ్,ఎం. సత్యనారాయణ యాదవ్,జ.అశోక్ బాబు యాదవ్, నిరంజన్ కుమార్ యాదవ్,కాశీ చంద్ర యాదవ్, నికేతన్ కుమార్ యాదవ్,సారిక యాదవ్, బాలసుబ్రహ్మణ్య తేజ యాదవ్,ఎం.బి.బాల హర్షిత, మోరియా యాదవ్,ఇరాన్ యాదవ్,భార్గవ్ యాదవ్, మంజు,మౌనిక,కల్పన,డాక్టర్ ప్రణీత యాదవ్ తదితరులు ఉన్నారు.కుటుంబ సమేతంగా పాల్గొన్న వీరంతా నర్సింలు యాదవ్ కి నివాళులర్పించారు.




# అల్లు అర్జున్ సినిమాలో సమంత?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, ప్రముఖ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో రాబోతున్న భారీ ప్రాజెక్ట్‌పై సినీ వర్గాల్లో రోజుకో ఆసక్తికర వార్త ప్రచారంలోకి వస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించి మరో హాట్ టాపిక్ ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రంలో ఓ కీలకమైన ప్రత్యేక పాత్ర కోసం స్టార్ హీరోయిన్ సమంతను తీసుకునే ఆలోచనలో చిత్ర బృందం ఉన్నట్లు తెలుస్తోంది.


విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమాలో కథను మలుపు తిప్పే ఒక స్పెషల్ రోల్ ఉందట. ఆ పాత్రకు సమంత అయితే సరిగ్గా సరిపోతుందని భావించిన మేకర్స్, ఇప్పటికే ఆమెను సంప్రదించి చర్చలు జరిపినట్లు చెబుతున్నారు. ఈ ప్రత్యేక పాత్ర కోసం సమంతకు దాదాపు రూ. 3 కోట్ల వరకు పారితోషికం ఆఫర్ చేసినట్లు కూడా గట్టిగా ప్రచారం జరుగుతోంది. ఈ ఆఫర్‌కు సమంత కూడా సుముఖంగా ఉన్నారని, దాదాపుగా అంగీకరించినట్లేనని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది.'పుష్ప' సినిమాలో ఐటమ్ సాంగ్‌తో దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఉర్రూతలూగించిన సమంత, ఆ తర్వాత నటిగా, నిర్మాతగా తన కెరీర్‌లో ముందుకు సాగుతున్నారు. ఆమెకున్న పాన్-ఇండియా క్రేజ్ దృష్ట్యా, అల్లు అర్జున్-అట్లీ సినిమాలో ఆమె ఉనికి ప్రాజెక్ట్‌కు మరింత బలాన్ని చేకూరుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ఈ వార్తలపై ఇప్పటివరకు చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఒకవేళ ఈ ప్రచారమే నిజమైతే, ఈ క్రేజీ కాంబినేషన్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకడం ఖాయం.



## మెగాస్టార్ సరసన 'శశిరేఖ'.. ఆకట్టుకుంటున్న నయనతార లుక్

మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా, ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రం నుంచి ఓ ఆసక్తికరమైన అప్‌డేట్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్న నయనతార పాత్ర పేరుతో పాటు ఆమె ఫస్ట్ లుక్‌ను అభిమానులతో పంచుకున్నారు.

ఈ చిత్రంలో నయనతార 'శశిరేఖ' అనే పాత్రలో కనిపించనున్నట్లు దర్శకుడు అనిల్ రావిపూడి సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా అధికారికంగా ప్రకటించారు. పాత్రకు సంబంధించిన లుక్‌ను కూడా విడుదల చేయగా, అది ఆకట్టుకుంటోంది. ఇదిలా ఉండగా, దసరా పండగ సందర్భంగా రేపు మరో సర్‌ప్రైజ్ కూడా రాబోతోందని అనిల్ రావిపూడి తన పోస్టులో పేర్కొన్నారు. దీంతో అభిమానుల్లో ఉత్కంఠ మరింత పెరిగింది. పండగ రోజు రాబోయే ఆ కొత్త కబురు ఏమై ఉంటుందా? అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



ఈ సినిమాలో విక్టరీ వెంకటేశ్ కూడా ఓ ముఖ్యమైన పాత్రలో నటిస్తుండటం విశేషం. చిరంజీవి, వెంకటేశ్ వంటి అగ్ర తారలు కలిసి నటిస్తుండటంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి, ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల చేస్తామని గతంలోనే మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే.

# నాగార్జున పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు

**అనుమతి లేకుండా పేరు, వాయిస్ వాడొద్దని హైకోర్టు కఠిన ఆదేశాలు**

**ఏఐ, డీప్‌ఫేక్‌లతో దుర్వినియోగానికి పాల్పడితే చర్యలని హెచ్చరిక**



ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జునకు ఢిల్లీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయన వ్యక్తిగత హక్కులకు (పర్సనాలిటీ రైట్స్) రక్షణ కల్పిస్తూ న్యాయస్థానం కీలక మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. కృత్రిమ మేధ (ఏఐ), డీప్‌ఫేక్ టెక్నాలజీలను ఉపయోగించి తన పేరు, స్వరం, ఫొటోలను అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాలకు వాడుకోవడాన్ని సవాల్ చేస్తూ నాగార్జున ఈ పిటిషన్ దాఖలు చేశారు.జస్టిస్ తేజస్ కారియా నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. నాగార్జున నుంచి ముందస్తు అనుమతి పొందకుండా ఆయన పేరును గానీ, స్వరాన్ని గానీ ఎలాంటి వాణిజ్య ప్రకటనల కోసం ఉపయోగించరాదని కోర్టు స్పష్టం చేసింది. ఏఐ, మెషిన్ లెర్నింగ్, డీప్‌ఫేక్స్ వంటి టెక్నాలజీల ద్వారా నాగార్జున గుర్తింపును దుర్వినియోగం చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది. ప్రస్తుత డిజిటల్ యుగంలో సెలబ్రిటీల హక్కుల పరిరక్షణకు సంబంధించి ఈ తీర్పు ఒక మైలురాయిగా నిలుస్తుందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

# ఆకట్టుకుంటున్న ధనుశ్ 'తేరే ఇష్క్ మే' టీజర్



ప్రముఖ నటుడు ధనుశ్, దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్ కలయికలో వచ్చిన 'రాంజానా' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే. ఇప్పుడు ఈ విజయవంతమైన కాంబినేషన్‌లో 'తేరే ఇష్క్ మే' అనే మరో ఆసక్తికర చిత్రం రాబోతోంది. ఈ సినిమాకు సంబంధించిన టీజర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ టీజర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది.టీజర్‌ను బట్టి చూస్తే, ఇది ఒక తీవ్రమైన, భావోద్వేగభరితమైన ప్రేమకథ అని స్పష్టమవుతోంది. ముఖ్యంగా టీజర్‌లో ధనుశ్ చెప్పిన ఓ డైలాగ్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. "నా తండ్రి దహన సంస్కారాల కోసం బనారస్ వెళ్లాను. అప్పుడే నీకోసం కాస్త గంగాజలం తీసుకురావాలనిపించింది. నువ్వు కొత్త జీవితం మొదలుపెడుతున్నావు కదా, కనీసం నీ పాత పాపాలను అయినా కడుక్కో" అంటూ కథానాయిక కృతి సనన్‌ను ఉద్దేశించి ధనుశ్ చెప్పే డైలాగ్ బాగుంది. ప్రేమలో మోసపోయిన ఓ యువకుడి ఆవేదన ఆయన పాత్రలో కనిపిస్తోంది.ఈ చిత్రంలో ధనుశ్ ఒక ఎయిర్‌ఫోర్స్ అధికారిగా నటించనున్నారు. ఆయన సరసన కృతి సనన్ కథానాయికగా నటిస్తుండగా, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. హిందీ, తమిళ భాషల్లో ఏకకాలంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# హీరోయిన్ డింపుల్ హయతిపై కేసు నమోదు

వివాదాలతో తరచూ వార్తల్లో నిలిచే సినీ నటి డింపుల్ హయతి, తాజాగా మరో తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. తన ఇంట్లో పనిచేస్తున్న సహాయకురాలికి జీతం ఇవ్వకుండా చిత్రహింసలకు గురిచేశారన్న ఫిర్యాదుపై ఆమె, ఆమె భర్తపై హైదరాబాద్‌లోని ఫిలింనగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ ఘటనతో ఆమె మరోసారి చర్చనీయాంశంగా మారారు.

వివరాల్లోకి వెళితే, డింపుల్ హయతి ఇంట్లో ఒడిస్సాకు చెందిన ఇద్దరు యువతులు కొంతకాలంగా పనిచేస్తున్నారు. అయితే, వారికి సరైన జీతం ఇవ్వకుండా వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తాయి. జీతం అడిగినందుకు తమను చిత్రహింసలు పెట్టడమే కాకుండా, ఉన్నపళంగా ఇంట్లోంచి బయటకు గెంటేశారని ఆరోపిస్తూ బాధితులు ఆమె నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్ వద్ద ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. బాధితులలో ఒకరైన పనిమనిషి ఫిలింనగర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. జీతం ఇవ్వకపోగా, కుక్క అరిచిందన్న చిన్న కారణంతో తనపై దాడి చేయబోయారని, నగ్నంగా చేసి ఆ దృశ్యాలను వీడియో తీసేందుకు ప్రయత్నించారని ఆమె తన ఫిర్యాదులో తీవ్ర ఆరోపణలు చేశారు. తన భర్త లాయర్ అంటూ డింపుల్ తమను బెదిరించినట్లు కూడా బాధితురాలు పేర్కొన్నారు.

